ఇంజనీర్స్‌డే ప్రత్యేక అనుబంధం - ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆధునిక భారతదేశ పితామహులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఇంజనీర్లను గౌరవించడం, దేశ నిర్మాణానికి సహకరించడం మనందరి బాధ్యత

నేడే ఇంజినీరింగ్ డే

ఇంజినీరింగ్ రంగానికి విశ్వేశ్వరయ్య చేసిన కృషి నేటి యువతకు మార్గదర్శకం. 1960లో విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా భారతదేశంలో ఇంజనీర్ల దినోత్సవాన్ని సెప్టెంబరు 15న జరుపుకుంటారు. సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్‌గా పని చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861-1962) గౌరవార్థం, ఆయన పుట్టినరోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. విశ్వేశ్వరయ్య "ఆధునిక భారతదేశ పితామహుడు"గా పరిగణించబడే సివిల్ ఇంజనీర్. అతను కష్ణరాజ సాగర్ డ్యామ్ మరియు విధాన సౌధ (కర్ణాటక రాష్ట్ర శాసనసభ స్థానం)తో సహా భారతదేశంలో అనేక ముఖ్యమైన నిర్మాణాలను రూపొందించాడు మరియు నిర్మించాడు.

ఏ దేశమైనా, ఏపట్టణమైనా అభివృద్ధి చెందడంలో ఇంజనీర్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మానవ జీవన శైలీని ఇంజనీర్లు సులభతరం చేశారు. ఇంజనీరింగ్‌లో కెరీర్ అనేది విద్యార్థుల కల. ఇందులో భాగంగానే సివిల్ ఇంజనీర్ కావాలనుకునే వారిలో చాలా మంది ఉన్నారు. అయితే భారతదేశపు మొదటి సివిల్ ఇంజనీర్ అని డా.మోక్షగుండం విశ్వేశ్వరయ్యను (ఎం.వీ) అనికూడా పిలుస్తారు. డాక్టర్ ఎం. విశ్వేశ్వరయ్య 1860 సెప్టెంబర్ 15న మైసూరులోని కోలార్ జిల్లా, ముద్దనహళ్లిలో జన్మించారు. ఎం.వీ పుట్టిన రోజు భారత ప్రభుత్వం 1868లో సెప్టెంబర్ 15ను ఇంజనీర్స్ డేగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంజినీరింగ్ రంగంలో ఎం.వీ (డ్యామ్‌లు, రిజర్వాయర్లు, జలవిద్యుత్ ప్రాజెక్టులు) చేసిన అద్భుతమైన పని కారణంగా, 1955, సెప్టెంబర్ 15 (సంవత్సరం 1860)లో భారతరత్న అవార్డు ప్రకటించారు. దాంతో ఈ రోజును జాతీయ ఇంజనీర్ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారు. అంతేకాకుండా భారతదేశంతో పాటు, శ్రీలంక, టాంజానియా (ఆఫ్రికా)లో కూడా (సెప్టెంబర్ 15న) ఇంజనీర్స్ డే జరుపుకుంటారు. మన దేశంలోని ఇంజనీర్లను గౌరవించడం, దేశ నిర్మాణానికి సహకరించడం మనందరి బాధ్యత.



మైసూర్ సోప్ ఫ్యాక్టరీ...

ఇంజనీరింగ్‌లో పితామహుడైన ఎంవీ సివిల్ ఇంజనీర్‌గానే కాకుండా రాజకీయ నాయకుడుగా, మైసూర్ 19వ దివాన్‌గా కూడా పనిచేశారు. బ్రిటీష్ ఇండియన్ ఎంపైర్ యొక్క నైట్ కమాండర్ అవార్డును ప్రదానం చేశారు. బాంబే పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేశారు. మైసూర్‌లోని కృష్ణరాజ సాగర్ డ్యామ్ అభివృద్ధి, దక్కన్ పీఠభూమిలో నీటిపారుదల వ్యవస్థ, హైదరాబాద్‌కు వరద రక్షణ వ్యవస్థ వంటి సంక్లిష్టమైన పనులను ఆయన చేశారు. దీంతో పాటు సివిల్ ఇంజినీరింగ్ ప్రాజెక్టు కింద చాలా పనులు జరిగాయి. మైసూర్ దివాన్‌గా, అతను మైసూర్ సోప్ ఫ్యాక్టరీ, బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, మైసూర్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, అనేక ఇతర పరిశ్రమలను స్థాపించారు.

మనది ఇంజనీర్ల దేశం..

ప్రపంచంలో అత్యధిక ఇంజనీర్లు ఉన్న భారతదేశంలో మనది రెండవ స్థానం. అందుకే ఇండియాను ఇంజనీర్ల దేశం అంటారు. భారతదేశ సమగ్రాభివృద్ధిలో ఇంజనీర్లకు ముఖ్యమైన పాత్ర ఉంది. భారతదేశానికి సివిల్ ఇంజనీరింగ్ చాలా ముఖ్యమైనది. సివిల్ ఇంజనీరింగ్‌తో పాటు, ఐటీ పరిశ్రమలో భారతదేశం నంబర్ వన్ దిశగా అడుగులేస్తోంది. ఇంజనీరింగ్ మెకానికల్, ఏరోనాటికల్, కెమికల్, కంప్యూటర్ మొదలైన ఇతర రూపాలు కూడా భారతదేశ అభివద్ధికి చాలా ముఖ్యమైనవి.

క్లిష్ట పరిస్థితుల్లో కూడా..

ఎం.వీ తండ్రి శ్రీనివాస శాస్త్రి సంస్కృత పండితులు, ఆయుర్వేద వైద్యుడుకూడా. విశ్వేశ్వరయ్య తల్లి పేరు వెంకచమ్మ. సాధారణ కుటుంబంలో జన్మించిన విశ్వేశ్వరయ్య 12 సంవత్సరాల వయస్సులో తండ్రి మరణించారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా తన పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత, పూణేలోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు.

స్మారక చిహ్నం

ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఎం.వీ జన్మస్థలంలోని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్మారక చిహ్నం దగ్గర పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్వేశ్వరయ్య నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తోంది. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అవార్డులు, బిరుదులు, అతని వ్యక్తిగత వస్తువులను ప్రదర్శిస్తారు. స్థానికులు ఈ స్థలాన్ని దేవాలయంలా భావిస్తారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ముందుకు సాగేవిధంగా చైతన్యం చేస్తారు. పరిశోధనలో వున్న యువ ఇంజనీర్లకు రివార్డ్స్ అందిస్తారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వరంగల్-ములుగు
ఆదివారం సెప్టెంబర్ 15, 2024

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు 'విజ్డమ్' విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు విజ్డమ్ హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్‌డీ.జావెద్ తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో ఎంపికైన నలుగురు విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి జయంత్, సల్మాన్, 9వ తరగతికి చెందిన రాణి, గౌతమి ఎంపిక కావడం గర్వకారమన్నారనమని ప్రిన్సిపాల్ జావెద్ తెలిపారు. కేవలం చదువులే కాకుండా క్రీడలకు ప్రాధన్యతనిచ్చి ప్రోత్సహించడం వల్ల విద్యార్థులు తమ ప్రతిభను చాటు కుంటున్నారని పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డీ జహంగీర్ అన్నారు.విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ అడ్వైజర్, నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, వైఎస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, కోచ్ ప్రశాంత్ కుమార్, పీఈటీ రియాజుద్దీన్, రాజేష్, పృథ్వీ, వీరభద్రయ్య, మధు, మంజుల, శ్రీలత, రాజేష్ పాల్గొన్నారు.



మానసిక వికాసంపై అవగాహన

నవతెలంగాణ కాశిబుగ్గ

కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి హైస్కూల్‌లో శనివారం పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ మానసిక వేత్త దిలీప్ కుమార్ (ఎంఎస్-లండన్) ఏకగ్రత, పట్టుదల, ఆత్మ విశ్వాసం పెంపొందించు కునేందుకు కావాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఏకగ్రత కోసం కొన్ని ఆల్ఫామైండ్ టెక్నిక్‌లను విద్యార్థులకు వివరించారు. నిశ్చలమైన మనసుతో మాత్రమే ఇవి సాధ్యమని, అచంచలమైన మనసుతో దేనినైనా సాధించగలమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దేవిక, చిరంజీవి, వెంకటేశ్వర్లు, సతీష్, నాజియా, అంజూమ్, వీణ, స్వాతి పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్

నవతెలంగాణ-నెక్కొండ

మండలం రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రాజనాల సంపత్ శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రాజనాల సంపత్‌కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల కోసం పార్టీలో చేరిన వారికి సమచితస్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన ప్రజా పాలనను నచ్చి పార్టీలో చేరినట్లు వైస్ చైర్మన్ సంపత్ చెప్పారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ మైపాల్‌రెడ్డి, వెంకటాపురం మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల బాబు, నాయకులు కుసుమ చెన్నకేశవులు, న్యాల సుధాకర్, గుజ్జేటి సురేష్, బండారి అనిల్ కుమార్, కొండపల్లి వెంకటేశ్వర్లు, కొండపల్లి సురేందర్, గాడిదల సూరయ్య, బొమ్మగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ సమైక్యతకు హిందీ భాష దోహదం

డీఐఈఓ శ్రీధర్ సుమన్

టెక్రిస్ కళాశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నవతెలంగాణ-పర్వతగిరి

భారత దేశంలో విభిన్న భాషాప్రాంతాల మధ్య సమైక్యతకు, ప్రజల్లో జాతీయతా భావాన్ని పెంపొందించడానికి హిందీ దోహద పడుతుందని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మైనారిటీ గురుకులంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు ఎంతగానో దోహద పడిందన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష దినోత్సవ ప్రాముఖ్యతను, నిత్యజీవితంలో హిందీ భాష ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉదాహరణలతో వివరించారు. భారత ప్రధాని సైతం విశ్వగురుగా ఎన్ని దేశాలు తిరిగినా అక్కడ భారత వాణికి హిందీలోనే వివరిస్తున్నట్లు ప్రస్తావించారు. హిందీ నేర్చుకున్నవారు ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, అనువాదకులుగా వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. పాఠశాలలో పలువురు హిందీ భాషా సేవకులను సన్మానించరు. ఈ కార్యక్రమంలో టెక్రిస్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు డి ఆర్.సరిత, సుచిత్ర మెరి, సౌజన్య అనిత, సునీత, గౌస్‌అజం, చక్రూ జా నస్రీం, రాజశేఖర్, షకీల్ శోభారాణి, శ్రీవిద్య షబ్బీర్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. పర్వతగిరి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ హిందీ భాష మనదేశ సమైక్యతను పెంపొందించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు.ప్రతి భారతీయుడు హిందీ నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు ఎల్ రజిత, డాక్టర్ ఎం రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం తమ సంఘం పని చేస్తుందని పిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం జరిగిన పీఆర్‌టియు వర్ధన్నపేట మండల విస్తత స్థాయి సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాటాడారు. ఎన్నో ఏళ్లుగా పీఠముళ్లతో పెనవేసుకున్న ఏకీకత సర్వీస్ రూళ్లను త్వరలో సాధించుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వంతో మెరుగైన పీఆర్సీ సాధించుకుంటామన్నారు. అనంతరం 2024-25, 2025-26 సంవత్స రాలకుగాను నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిమ్మ మనుజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంగళ అశోక్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా తమ్మి దయాకర్, ఉపాధ్యక్ష్యుడిగా బొమ్మినేని జితేందర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా కూరాకుల సుజాత, మహిళా కార్యదర్శిగా ధార భవాని, కార్యదర్శిగా స్వప్న ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రవీందర్, రఘు, నితీన్‌రెడ్డి వ్యవహరించారు.



పర్వతగిరి పీఆర్‌టీయు మండల కమిటీ ఎన్నిక

మండల కేంద్రంలో శనివారం పిఆర్టియు టీఎస్ పర్వతగిరి మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు భూక్య రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్యరాములు, ప్రధాన కార్యదర్శిగా మేడిది నాగేశ్వరరావు, అసోసియేటివ్ ప్రెసిడెంట్‌గా పాక కుమార్, ఉపాధ్యక్షులుగా సాంబారి అనిల్, మహిళా ఉపాధ్యక్షులుగా కల్పన, కార్యదర్శిగా జలంధర్, మహిళా కార్యదర్శిగా రాణి రుద్రమదేవి ఎన్నికయ్యారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు పడిదెల నర్సింగారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు పడిదెల వేణుగోపాల్ రావు-అన్నపూర్ణ దంపతులు తమ వంతు సహాయంగా విరాళం రూ.25,116లు నగదు రూపకంగా అందజేశారు.

బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో తనిఖీ

నవతెలంగాణ-మంగపేట

మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని జిల్లా వైద్యాధికారి అప్పయ్య అన్నారు. శనివారం మండలంలో పర్యటించిన ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో బ్రహ్మణపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు నిఖిల్ కుమార్ ఎంసిహెచ్ టీం వైద్యుడు నాగనీష్ లు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వారం రోజుల నుండి జిల్లాలో గల 174 గ్రామ పంచాయతీలలోని 502 ఆవాసాలలో వైద్యులు వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం అకినేపలి మల్లారంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 93 మందిని పరీక్షించినట్లు చెప్పారు. అక్కడి నుండి బ్రాహ్మణపల్లి పీహెచ్సీకి చేరుకుని ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్, నర్సింగ్ ఆఫీసర్, ఏఎన్ఎం ఆశలు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరిని కోల్పోవడం సీపీఐ(ఎం)కు తీరని లోటు

ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడమే నిజమైన నివాళి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య

నవతెలంగాణ-వరంగల్

మార్కిస్ట్ మహా మేధావి సీపీఐ(ఎం)జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం అని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య అన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సీతారాం ఏచూరి సంతాప సభ రామసురేందర్ భవన్‌లో జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జి నాగయ్య హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగి నిరంతరం శ్రమ దోపిడీకి, కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి మహోన్నత వ్యక్తిగా, సమాజం గర్వించేదగ్గ మహాయోధునిగా సీతారాం ఏచూరి ఎదిగారని ఆయన అన్నారు. రాజ్యసభ ఎంపీగా ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. ప్రపంచ మేధావిగా కూడా గుర్తించబడ్డ గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. చిన్న వయసులోనే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై అంచలంచెలుగా ఎదిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయ్యారని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఊపిరితిత్తుల ఇబ్బందితో ఆయన మరణించడం పార్టీకి తీరని లోటని అన్నారు. వరంగల్ ప్రజలకు ఏచూరి సీతారాం సుపరిచితుడని, 2005లో జక్కలొద్ది గుడిసెవాసుల పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం బాబు, నలిగంటి రత్నమాల, భూక్య సమ్మయ్య, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



17న నర్సంపేట వైద్య కళాశాల ప్రారంభం

మంత్రులు రాక

పలు అభివృద్ధి పనుకు శంకుస్థాపన

హెలిప్యాడ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 17న వైద్య కళాశాల ప్రారంభానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహా, ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరు కానున్నారని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పాకాల రోడ్డులో నిర్మించిన జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద తదితర అధికారులతో కలిసి సందర్శించారు. ప్రారంభానికి సిద్ధం చేయాల్సిన పనులను పరిశీలించారు. కళాశాల, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వివిధ్య పరికరాలను పరిశీలించి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, బోధన వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అక్కడి నుంచి మార్కెట్‌లో హెలిప్యాడ్ ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య కళాశాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేశామన్నారు.ఈ విద్యా సంవత్సరంలో 50మంది వైద్య విద్యార్థులకు ప్రవేశం ఉంటుందని, వీరికి బోధన చేయడానికి సరిపడా ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్‌లు నియమాకం అయ్యారని తెలిపారు. ఆసుపత్రితో పాటు విద్యార్థులకు కావాల్సిన తరగతి, వసతి వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్సీలు హాజరు కానున్న ఈ ప్రారంభం అనంతరం పట్టణంలో రూ.32 కోట్లతో మంజూరు నిధులతో చేపట్టనున్న మంచి నీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. పాకాల కాల్వల ఆధునీకరణ కోసం సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. అభివృద్ధి పనులను మంత్రులను సమీక్షించనున్నారని తెలిపారు.



ప్రారంభానికి ఏర్పాట్లు పగడ్బందీ : కలెక్టర్

కళాశాల ప్రారంభ కార్యక్రమానికి ఏర్పాట్లు పగడ్బందిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్‌ను సందర్శించారు. ఆవరణంలో మొక్కలు నాటారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహా, జిల్లా ఇన్‌చార్జి, రెవిన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరరి అనసూయ తదితర ప్రజాప్రతినిధులు అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డీసీపీ రవీందర్, డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసుధనరావు, జిల్లా బీసీ సంక్షేమాధికారి పుష్పలత, జెడ్పీ సీఈవో రామిరెడ్డి, ఇంజనీరు అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, పెండెం రామానంద్, సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, వేముల సాంబయ్య, వైద్యాధికారులు డాక్టర్ వెంకటరమణ, ఈఈ, డీఈ, ఉద్యానవన, తదితరలు పాల్గొన్నారు.

చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవు

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్

చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాలను పుర స్కరించుకొని వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గ పరిధిలోని పద్మాక్షి గుండం, బంధం చెరువు ప్రాంతాల్లో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాయిని క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవాలకు హాజరయ్యే వారికి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియోజక వర్గ పరిధిలో ఇప్పటికే చాలా చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయనే సమాచారం ఉందని, కబ్జాలకు పాల్పడిన వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. కబ్జాలకు పాల్పడిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని, లేకుంటే హైడ్రా తరహా చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పోరేటర్ మానస రాంప్రసాద్, సీఎంహెచ్‌ఓ డా. రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిఈ సంతోష్ బాబు, తహసిల్దార్ బావు సింగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, మాజీ కార్పొరేటర్లు అబూ బాకర్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయం

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

నవతెలంగాణ-వాజేడు

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. శనివారం వాజేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కొంతమంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తను పార్టీ మారినట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే ద్యేయంగా పని చేసి తన మార్క్ చూపిస్తానని, కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. మండలంలోని సమస్యలే కాకుండా కార్యకర్తల వ్యక్తిగత సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో జ్వరాల తీవ్రత వుందని, గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టి రోగాలు అరికట్టాలని అధికారులకు ఆదేశాలు చేశానని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టడం వల్ల గ్రామాలలో మురుగు నీటితో నిండి విష జ్వరాలు వచ్చే ప్రమాదం వుందని, తక్షణమే గ్రామాలలో శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి, మండలంలో పలు గ్రామాలలో అవసరమైన సీసీ రోడ్ల ప్రతిపాదనలు చేసేందుకు పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, దంతులూరి ప్రసాద రాజు, దాట్ల వాసు బాబు, దాట్ల జగన్ బాబు,దాట్ల సుధాకర్, ఎస్.కె ఖాజావలి, చెన్నం ఎల్లయ్యరాణి మేకల రాంబాబు పాల్గొన్నారు.



'జయదేవ్'ను విధుల నుండి తొలగించాలి

మంత్రికి సీతక్కకు ఉపాధ్యాయ సంఘాల పోరాట జిల్లా స్టీరింగ్ కమిటీ వినతి

నవతెలంగాణ-ములుగు

జిల్లా విద్యాశాఖాధికారి అండతో వసూళ్లకు పాల్పడుతున్న ఏసీజీఈ సైన్స్ అధికారి అప్పని జయదేవ్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మంత్రి సీతక్కకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా యుయస్పీసి రాష్ట్ర బాధ్యులు చావబాబు మంత్రి సీతక్కకు జిల్లా విద్యాశాఖాధికారి చేస్తున్న అవినీతి అక్రమాలను కూలంకషంగా వివరించారు. ఏసిజిఇ సైన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అప్పని జయదేవ్ ఉపాధ్యాయుడనే విషయం మరిచి దళారి పాత్ర పోషిస్తూ ఉపాధ్యాయుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సాహించి, విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేయించారని, పరీక్షల నిధులు దుర్వినియోగం చేశారని, ఇతన్ని వెంటనే విధుల నుండి తొలగించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్వాలిటీ కో ఆర్డినేటర్‌గా మల్లారెడ్డి అక్రమ నియామకాన్ని రద్దుచేసి సీనియర్లకు అవకాశం కల్పించాలన్నారు. బదిలీలు పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయని, వీటిని సరిచేసి సీనియర్లకు న్యాయం చేయాలని మంత్రికి వివరించారు. ఏండ్ల తరబడి జిల్లా విద్యాశాఖ కార్యాలయ పరీక్షల విభాగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారు పని చేస్తున్న పాఠశాలలకు పంపాలని, సమగ్ర శిక్షలో కో ఆర్డినేటర్స్‌గా పనిచేస్తున్న వారి కాలపరిమితి ముగిసినందున వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు వాసుదేవ రెడ్డి,గస్ రెడ్డి ఆదిరెడ్డి,హట్కర్ సమ్మయ్య, రేగా నరేంద్ర కుమార్,జక్కుల వేంకటస్వామి, మంకిడి రవి, లక్ష్మయ్య పాపారావు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అప్పుల మనోవేదనతో గుండెపోటుకు గురై గీతకార్మికుడి మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన రాంగాని లక్ష్మీనారాయణ (55) తెలంగాణ కల్లుగీత గీత కార్మికుడు నాలుగు సంవత్సరాల నుండి మిరప చేను నష్టాల్లో ఉండగా అప్పులు ఎక్కువై మనోవేదనకు గురై గుండెపోటుకు గురై శనివారం ఉదయం 6:30 గంటలకు మృతి చెందాడు. సిపిఆర్ చేసిన ప్పటికీ ఫలితం లేక పోలేక లక్ష్మీ నారాయణ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన ప్రకారం.. లక్ష్మీ నారాయణ మూడు రూపాయల నుండి 4,5 రూపాయలకు వడ్డీకి అప్పు తీసుకున్నాడని తెలిపారు. గత మూడేండ్లలో అప్పు సుమారుగా రూ.25లక్షల వరకు పెరిగిందని తెలిపారు. డబ్బులు ఇచ్చిన వారు అడగటంతో అప్పు ఎలా తీర్చాలనే తీవ్ర మనస్థాపానికి గురై గుండెపోటుకు గురైనట్లు బంధువులు తెలిపారు.



గీత కార్మికుడి కుటుంబానికి మాజీ జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శ

అప్పులు ఎక్కువై మనోవేదనకు గుండెపోటుతో మృతి చెందిన రాంగాని లక్ష్మీనారాయణ భౌతిక కాయాన్ని మాజీ జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

28న జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీలు

డీవైఎస్‌ఓ తుల రవి

నవతెలంగాణ-ములుగు

డైరెక్టర్ ఆఫ్ యూత్ సర్వీస్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28న జిల్లా స్థాయి యువజనోత్సవాలు, పోటీలు నిర్వహించనున్నట్టు డీవైఎస్ఓ తుల రవి శనివారం తెలిపారు. వాటి వివరాలను ఆయన వెల్లడించారు.ఇలివత్తం మొత్తం 40 నేపథ్య పోటీలు ఉంటాయని, ఫోక్ డ్యాన్స్ 10, ఫోక్స్ సాంగ్స్ 10, సోలో ఫోక్ డాన్స్ 5,సోలో ఫోక్ సాంగ్స్,5, లైఫ్ స్కిల్ మొత్తం 9 కవిత్వం 2,కథ రచన 3,పెయింటింగ్ 2,ప్రకటన 2,యువకీర్తి మొత్తం 21 హస్తకళ 7,వస్త్ర 7,వ్యవసాయ ఉత్పత్తులు 7, మొత్తం 100సైన్స్ మేళా ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన బందం జనవరి 12 నుంచి 16వరకు కర్ణాటకలో జరిగే జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. యువతీ యువకులైన అభ్యర్థులు ములుగు జిల్లాకు చెందిన వారై ఉండి 15నుండి 29 లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. కళాకారులు ఆయా అంశాలకు సంబంధించిన సామాగ్రిని తెచ్చుకోవాలన్నారు. వారి జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు జిరాక్స్, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 17 నుండి 20,తేదీలోపు సంక్షేమ భవన్లోని డివైఎస్ఓ కార్యాలయంలో దరఖాస్తు ఫారం పొంది వాటిని పూర్తి చేసి సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7330326241, 9849011113 నెంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి పంచాయతీ ఫ్రూట్ ఫారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఐదుగురు బాధిత కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ శనివారం రూ.15వేల ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందించినట్లు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆశీస్సులు ఉంటాయని కష్టకలంలో ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మీ-అనీల్‌యాదవ్, హనుమత్ పాల్గొన్నారు.



ఏటూరునాగారంలో మహాన్నదానం



నవతెలంగాణ-ఏటూరునాగారం

వినాయకుడి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని స్థానిక ఎస్సై తాజొద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ నిర్వహించారు. అనంతరం గణపతి కమిటీ వారు ఎస్సైని సత్కరించారు. భక్తులకు అన్నదానం వడ్డించారు. బొడ్రాయి వద్ద 108 ప్రసాదాలను గణపతి దేవుడికి సమర్పించగా ఎస్సై హాజరై పూజలు చేశారు. అనంతరం సత్యానారాయణ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెండ్యాల సంతోష్, తాళ్లపల్లి నరసింహులు, సప్పిడి రాము, పోగుల లక్ష్మీనారాయణ, అలువాల శ్రీనివాస్, గడ్డం మహేష్, గడ్డం వినయ్, బాల్య సతీష్, బాల్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



బంధాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునికి పితృవియోగం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బంధాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గుమ్మడి మల్లేష్ తండ్రి, గుమ్మడి పాపయ్య (75) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆదివాసి నాయకుడు గుమ్మడి పాపయ్య మృతి చెందడంతో బంధాల, లింగాల, బొల్లెపల్లి, నర్సాపూర్ (పిఎ) గ్రామాల ప్రజలు తండోపాతండాలుగా కదిలారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం అంత్య క్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

నిమజ్జనం రోజు మద్యం అమ్మకాలు బంద్

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈనెల 16న గణేష్ విగ్రహాల శోభ యాత్ర, నిమజ్జన కార్యక్రమాల నేప థ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 సోమవారం మద్యం విక్రయాలను నిలిపివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 ఉదయం 6 గంటల నుండి 17 ఉదయం 6 గంటల వరకు కమిష నరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు, మద్యం సరఫరా చేసే బార్, రెస్టారెం ట్లు, క్లబ్‌లు, హోటళ్ల మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్ర మించి ఎవరైనా మద్యందుకాణాలు తెరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

28 నుండి ఐఎఫ్‌డబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ సమావేశాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐఎఫ్‌డబ్ల్యూజె) నేషనల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 28నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మ ధురలో జరుగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు జాతీయకమిటీ సభ్యులు వల్లాలజగన్, రాష్ట్రకార్యదర్శి బొక్క దయా సాగర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ.రాజు తెలిపారు. ఈనేషనల్ కౌన్సిల్ సమావేశం 2024 సెప్టెంబర్ 28 నుండి 30 వరకు మూడు రోజుల పాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మథురబందావన్‌లో ఐఎఫ్ డబ్ల్యూజె అధ్యక్షుడు కె . విక్రంరావు అధ్యక్షతన జరుగుతాయని ఇదే ప్రాంగణంలో నేషనల్ కాన్ఫెడరే షన్ ఆఫ్ న్యూస్‌పేపర్ న్యూఏజెన్సీ ఎంప్లాయిస్ యూనియన్స్ సమావేశం కూడా జరగనుంది. మథురలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలకు వరంగ ల్ ఉమ్మడి జిల్లా నుండి హాజరయ్యే మిత్రులు వారి పూర్తి వివరాలను వల్లాల జగన్ సెల్ నంబర్ 9948827295కు తెలియజేయాలని కోరారు.

సీతారాం ఏచూరికి డివైఎఫ్ఐ నివాళి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రజా సమస్యలపై జీవి తాంతం పోరాటం చేసిన సీపీ ఐ (ఎం) జాతీయ ప్రధాన కార్య దర్శి సీతారాం ఏచూరి మర ణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి అన్నారు హనుమకొండ కుమార్‌పల్లిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దేశ రక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం జీవితాంతం కృషిచేసిన ఏచూరి జీవితం ఆదర్శమని, జీవనంతోపాటు మరణంలో కూడా ఆయన ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గ్యారే వినీల్‌కుమార్, జం పాల రాజేందర్, దయ, కేశవ, మనోజ్ ,నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్య క్షులు తూముల, సదానందం, రంగారావు, ప్రభాకర్, వంశీ పాల్గొన్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే పరామర్శలు

నవతెలంగాణ-దామెర

శనివారము దామెర మండలంలో కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రామాభివద్ధి కమిటీ చైర్మన్ కెతి పెల్లి శ్రీధర్ రెడ్డి నీ మరియు ఊరుగొండ మాజీ సర్పంచ్ మల్లాడి రాజిరెడ్డి కోడలు మల్లాడి సింధును పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, మాజీ వైస్ ఎంపిపి జాకీర్ అలీ, బిఆర్ఎస్ నాయకులు కాంతాల కేశవరెడ్డి, పుల్యాల రఘుపతిరెడ్డి, సావు రే రాజేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ కేటాయింపు కలేనా ?

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వాలుమారినా మండలానికి '108' అంబులెన్స్ కేటాయించకపో వడం చాలా బాధాకరమని, అంబులెన్స్‌పై ఆశలు వదులుకోవా ల్సిందేనా అని దళిత సంఘ నాయకుడు మారేపల్లి సుధాకర్ అన్నారు. మం డల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారా య ణరావు మండలానికి 108అంబులెన్స్ మంజూరైందని పలుమార్లు చెప్పి నా రాకపోవడానికి ఎక్కడ ఆలస్యం జరుగుతుందో, అసలు మంజూరైందో కాలేదో అర్థంకాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

నవతెలంగాణ-శాయంపేట

అన్నిదానాల కంటే అన్నదానం మహా గొప్పదానం అని ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకొని శనివా రం మండల కేంద్రంలోని ఎస్సిఐ కాలనీలో గణ పతి మండపం వద్ద బాసాని పద్మ-జయప్రకాష్ దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ని ర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎస్సైని నిర్వా హకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పీఎస్‌పీ కళానిలయం సాంస్కృతిక ప్రదర్శనలు

నవతెలంగాణ-నయీంనగర్



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 డివిజన్లోని వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 5లో గల వెంకటేశ్వర గజానన మండలి ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద, పిఎస్‌పి కళానిలయం వారి కళా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల కూచిపూడి, భరతనాట్యం, ఆటపాటలు అలరించారు. అనంతరం కాలనీవాసులు కళాకారులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. సభికులు, కాలనీవాసులు చిన్నారుల ఆటపాటలకు మంత్రముగ్ధులయ్యారు.

నిమజ్జనంలో డీజేలు నిషేధం : సీఐ

నవతెలంగాణ-హసన్‌పర్తి

గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, డీజే సౌం డ్స్ నిషేధమని సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. మండల పరిధిలో గల వివిధ గ్రామాల్లో వినాయక మండప నిర్వహకులకు, డీజే ఓనర్లు, ఆపరేటర్లకు హసన్ పర్తి పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు.సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలు నిషేధం అని, డీజేఓనర్లు, ఆపరేటర్లను గణేష్ నిమజ్జన కార్యక్రమం దృష్ట్యా హసన్‌పర్తి తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఎవరైనా గణేష్ మండప నిర్వాహకులు, డీజేఓనర్లు, ఆప రేటర్లు అత్యుత్సాహంతో నిమజ్జన కార్యక్రమంలో డీజే పెట్టినట్లయితే చట్టపర మైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

అమరవీరుల త్యాగాలు వృథా కావు

నవతెలంగాణ-శాయంపేట

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లాంటి వారికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరా టంలో పాల్గొన్న చరిత్ర లేదని, పోరాటం గురించి మాట్లాడే అర్హత లేదని ఎం సీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి విమర్శించారు. మండలంలోని ప్రగతిసింగారంలో శనివారం ఆ పార్టీ పరకాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి నీల రవీందర్ అధ్యక్షతన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవా ల సమావేశం నిర్వహించగా ము ఖ్యఅతిథిగా ఉపేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ రెడ్డి హంసా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కూసం బుచ్చయ్య, మంద భద్రయ్య, ఎండి ఉస్మాన్, వక్కలకిషన్, పెంట తిరు పతి, మహేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, శంకర్, సమ్మయ్య, బాబురావు, రంజిత్, లింగస్వామి పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలి : ఆర్డీవో

నవతెలంగాణ-ఆత్మకూరు



గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని పరకాల ఆర్డిఓ నారాయణ అన్నారు. గణప తి నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు పూజలందుకు న్న గణనాధుని సోమవారం నిమజ్జన ఏర్పాట్లను కటా క్షపూర్ పెద్దచెరువును శనివారం పరకాల ఆర్డిఓ నారా యణ, ఏసీపీ కిషోర్‌కుమార్‌లు పరిశీలించారు. సోమ వారం గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై వారు మాట్లాడుతూ ఒక క్రేన్, భారీ కేడింగ్, నిమజ్జన పరిసరాల్లో లైటింగ్, అధికారులు పర్యవేక్షణకై టెంట్, మైక్‌సెట్‌ను ఏర్పాటు చేయాలని గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని సూచించారు. కట్టచదును తదితర పనులు ఆదివారం వరకు పూర్తి చేయా లని స్థానిక అధికారులను సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సంతోష్ కుమార్, డీఈ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

దర్జాగా రూ.2 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

- రెవెన్యూ అధికారులకు తెలిసినా మౌనం
- ఎవరి వాటా వారికి ముట్టిందనేది ప్రచారం



నవతెలంగాణ-హసన్‌పర్తి

పలుకుబడి ఉన్న బడానేతలు ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తున్నా నిలువరించాల్సిన అధికారులు మౌనం వహించడం పట్ల ప్రజల నుండి తీవ్ర విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి. సెంటు భూమిలేని నిరుపే దలు ప్రభుత్వ స్థలాల్లోగుడిసెలు వేసుకుంటే శివాలెత్తే అధికారులు పలుబడి కలిగిన వారు కబ్జా చేస్తున్నా నే తలమెప్పుకై అధికారగణం కళ్లు మూసుకుంటున్న తీ రుపట్ల పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని వంగపహాడ్ గ్రామంలోని సర్వే నెం.516లో దాదాపు 20 గుంటల ప్రభుత్వ భూమి ఇదే గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడు క బ్జా చేసి ఏకంగా ఉండడానికి దర్జాగా ఒక ఇంటిని ని ర్మించుకున్నాడు. రింగ్ రోడ్డును ఆనుకొని ప్రక్కనే ఉం డడం వల్ల దీని విలువ దాదాపు రూ.2కోట్ల పైనే ఉం టుంది. వంగపహాడ్ గ్రామ శివారులో సర్వే నెం. 516లో ప్రభుత్వం భూమివందల ఎకరాలు ఉండ గా అందులో నుండి అప్పటి ప్రభుత్వం 2012 సం వత్సరంలో 4 ఎకరాలు మోడల్ స్కూల్‌కు కేటాయిం చింది. మరో 2ఎకరాల స్థలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కేటాయించింది. స్కూల్‌కు, సొ సైటీకి చెందిన భూములను సైతం గత ప్రభుత్వంలో ఉన్న అప్పటి అధికార పార్టీ రాజకీయ నాయకులు ఎ వరికి తోచినంతగా వారు ఆక్రమించారు. మేమేమైనా తక్కువ తిన్నామా అనే చందంగా ఇప్పుడు అధికార పార్టీలో ఉన్న ఇదే గ్రామానికి చెందిన రాజకీయ నా యకుడు దర్జాగా ఒక ఇంటినే నిర్మించుకున్నాడు. ఈ స్థలం జీడబ్ల్యుఎంసీ పరిధిలో ఉంది. మరి ఇంటి ని ర్మాణ సమయంలో మున్సిపల్‌అధికారులు ఏమి చేశా రని ? తెలిసినా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నా రనే విమర్శలు వ్యక్తవుతున్నాయి. రెవెన్యూ అధికారు లకు సైతం ఈస్థలం కబ్జా చేశారని తెలిసినా ఎలాం టి చర్యలు తీసుకోవడంలేదు. కబ్జాచేసిన నాయకుడు అధికారపార్టీకి చెందిన వ్యక్తికావడం, ఎవరి వాటావా రికి అందడం వల్లే దీనిపై అధికా రులు చర్యలు తీసు కోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ విషయమై 'నవతెలంగాణ' తహసీల్దార్ చల్లా ప్రసాద్‌ను వివరణ కోరగా ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మాణాలు చేసినట్టు తమ దృష్టికి వచ్చిందని పూర్తి స్థాయి సర్వే చేయించి, నిర్మాణాలు కూల్చివేసి భూమిని స్వాధీనం పర్చుకుంటామని తెలిపారు.

సీఎంకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ క్షమాప ణ చెప్పాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేం దర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వరదలతో అల్లాడిపోతూంటే కనీసం ముఖం చూపించని నువ్వు నేడు సైకో పాడి కౌశిక్‌రెడ్డి కోసం ప్రెస్ మీట్ పెట్టడం సిగ్గుగా లేదాఅని బావ, బా మ్మరిది ఇద్దరు ఆధిపత్య పోరుకోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. నీ తండ్రి లేకుంటే రాజకీయంగా నీ బతుకు ఏమిటో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసు కోవాలని హితవుపలికారు. కేవలం 9నెలల్లోనే మీ అక్కసు తారస్థాయికి చేరు కొని, విచక్షణకోల్పోయి మాట్లాడుతున్నావని నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతూ నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు. హైడ్రా అంటే నీకెందుకుభయం అక్రమంగా నువ్వునిర్మించుకున్న కార్యాల యాలు, ఫామ్‌హౌస్‌లు కూల్చుతారనే భయంతో విచక్షణ రహితంగా మాట్లా డుతున్నావు. నీ మాటలని వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వీవోఏల వేతనాలు పెంచాలి

- మాజీ చీఫ్‌విప్, దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రామాల్లో మహిళాసం ఘాలకు, ప్రభుత్వ అధికారులకు, ప్ర జలకు అనుసంధానంగా పని చే స్తున్న వీవోఏల వేతనాలు పెం చాలని మాజీ ఎమ్మెల్యే దాస్యం వి నయ్‌భాస్కర్ అన్నారు. హనుమ కొండ, వరంగల్ జిల్లాల ముఖ్యుల సమావేశం శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాయలంలో నిర్వహించగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ వీవో ఓ, ఆర్పీలవేతనాన్ని రూ.25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీవో ఓలపై అధిక పనిభారం మోపుతున్నారని, కానీ వారి శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్నారు. వీవోఓలు వారి న్యాయమైన హక్కుల సాధనకు ఉద్యమిం చాలని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రూప్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షులు మారిప ల్లి మాధవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చందర్, రాష్ట్ర కోశాధికారి తిరుపతి, హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, జిల్లా అధ్యక్షులు భిక్షపతి, వరం గల్ జిల్లా అధ్యక్షులు రమేష్, వీవోఓలు తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి స్ఫూర్తితో ఆశయాలు కొనసాగిస్తాం : సీపీఐ(ఎం)





నవతెలంగాణ-నయీంనగర్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాంని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాలను కొ నసాగిస్తామని హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యు లు సారంపెల్లి వాసుదేవరెడ్డిఅన్నారు. శనివారం సీపీ ఐ(ఎం) హన్మకొండ సౌత్ మండలం ఆధ్వర్యంలో ఆర్ ఈసీ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వ హించి ఏచూరి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ మేరకు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ సీతా రాం ఏచూరి పేరు వినగానే ఒకనిండైన రూపం గు ర్తుకొస్తుంది, ఒక మేధోశిఖరం దర్శనమిస్తుంది, ఒక ఆప్యాయతా పలకరింపు గుండెను తాకుతుంది, ఒక స్నేహపూర్వక హస్తం భుజాన తడుతుంది. ఒక్కసారి చూసినవాళ్లకు కూడా ఈ ఎర్రసూరీడు పున్నమి చం ద్రుడిలా గుర్తుంటాడు అని అన్నారు. ఏచూరి చిన్నప్ప టినుంచి చురుకుగా ఉండేవాడని, ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యు)లో ఆర్థిక శా స్త్రం విద్యార్థిగా, విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా సీతా రాం ఏచూరిది కీలకమైన పాత్ర పోషించారన్నారు. వి ద్యార్థి ఉద్యమం ఎంతటి ప్రభావశీలమో ఇందిరా గాంధీనిసైతం నేరుగా ప్రశ్నించి,ఎదిరించి, విజయం సాధించిన తీరు గొప్ప నిదర్శనం అని గుర్తుచేశారు. ఏచూరికి ఒక నిరంతర అలవాటు ఒక సందే హం తలెత్తినా, ఒక నిదర్శనం అవసరమైనా, ఒక చారిత్రిక ఆధారం కావాల్సివచ్చినా ఎన్ని పుస్తకాల్కైనా తిరగెయ్యటం ఆయనకు అమితమైన శ్రద్ధ, ఆసక్తి. ఎంత చదివినా గుర్తుపెట్టుకునేవారు అన్నారు.

సీతారాం ఏచూరికి విద్యార్థి దశ నుంచి తాను న డుస్తున్న బాట మీద, నమ్మిన సిద్ధాంతం మీదా విశ్వా సము, స్పష్టతా సంపూర్ణంగా ఉండేవన్నారు. ఏ చూ రి ఎప్పుడూ వామపక్ష సిద్ధాంతాలను పాటిస్తూ, క్రమ శిక్షణతో, ప్రజాస్వామ్యంతో కూడిన మార్గాలను ప్రో త్సహించే నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. ఈ దేశప్రజల పక్షాన మాట్లాడ్డానికి, పోరాడ్డానికి తన విద్యార్థి జీవితంలో అంకితమైన సీతారాం ఏచూరి తుదిశ్వాస విడిచేదాకా అదేబాటలో నడిచారన్నారు. ఆ బాటనిండా ఎన్నెన్నో ఉత్తేజకర జ్ఞాపకాలను, అను భవాలను మనలను విడిచి వెళ్లిపోయారన్నారు.

ఆబాటను మరింత వెడల్పు చేసుకుంటూ ముమ్ముం దుకు నడవటమే ఆయనకు ఇష్టమైన నివా ళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు అలకుం ట యాకయ్య, నోముల కిషోర్, కంచర్ల కుమారస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, బొల్లా రం సంపత్, ఆలకుంట మల్లయ్య, పాలకొండ శ్రీ కాంత్, సప్పిడి మనోహర్, సంబరాజు శ్వేతా, యజ్ఞం స్రవంతి, పల్లపు చామంతి, అర్షం రాంకి, శివరాత్రి క రుణాకర్, సముద్రాల అనిల్, అనుబంధ సంఘాల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వానికి క్రీడలు

కిట్స్‌లో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2024 ప్రారంభం

నవతెలంగాణ-హసన్‌పర్తి



శారీరక ఆరోగ్యం, మానసిక దఢత్వం కోసం క్రీడలు అవసరం అని కిట్స్(డబ్ల్యూ) కళాశాల ప్రి న్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశానికి డబ్ల్యుడిటిటిఏ అధ్య క్షుడు అకారపు హరిష్ అధ్యక్షత వహించారు. టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ - 2024 పోటీలను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి క్యాంపస్‌లోని ఇండోర్ స్టేడియంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టేబుల్‌టెన్నిస్ ఆడాలంటే సాంకేతిక, దృశ్య నైపుణ్యాలు మెండుగా ఉం డాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్-19 బాలబాలికలకు,పురుషుల, మహిళలకు సెప్టెంబ ర్ 15,16 రెండు రోజులలో ఆరు విభాగాలకు టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వ హించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్‌డబ్ల్యు డాక్టర్, డాక్టర్ సుస్మిత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పింగిళి రమేష్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అజ్మీరా జైసింగ్, సునీల్‌కుమార్, వెంకటస్వామి, పిఆర్ఓ, డాక్టర్ డి.ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ సస్పెండ్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని వ్యవసాయశాఖ సంఘం కార్యాలయంలో జ రిగిన అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కాగా సహకార సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్‌ను సస్పెండ్ చేస్తూ డిసిఓ నీరజ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల సొసైటీ డైరెక్టర్లు నత్తి సుధాకర్ రేవూరి , జైపాల్‌రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు రైతుల నుండి సొసైటీ చైర్మన్ రవీం దర్ డబ్బులు వసూలు చేశారని వివరాలతో డిసిఒకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన అధికారులు అవినీతి, అక్రమాలను నిరూపణ కావడంతో చైర్మన్‌ను సస్పెండ్ చేస్తూ డిసిఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరు నె లలు పదవీకాలం ముందు చైర్మన్ సస్పెండ్ కావడంతో వైస్‌చైర్మన్ జనగాం ప్రభాకర్ గౌడ్‌ను ఇన్చార్జి చైర్మన్‌గా నియమిస్తూ జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ అధికారి నీరజ ఉత్తర్వులు జారీ చేశారు.

హౌజుబుజుర్గులో మహా అన్నదానం

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని హౌజుబుజు ర్గు గ్రామంలో ఆంజనేయ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వ ద్ద శనివారం స్థానికులు గుజ్జులా సదయ్య కుటుంబ సభ్యులు మహా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ గణేష్ నవరా త్రుల్లో భాగంగా పేద ప్రజలకు ఒకపూట ఆహారాన్ని అందించాలని సంక ల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీలక్ష్మీ గణపతి యూత్ సభ్యులు, యువ కులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల,కళాశాలలను బలోపేతం చేద్దాం

- సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-హసన్ పర్తి

ప్రతి ఒక్కరూ తాము చదువుకున్న పాఠశాలల, కళాశాల మౌలిక వసతులకోసం తమవంతుగా కృషి చేయాలని, తాను విద్య అభ్యసించిన హసన్‌పర్తి పాఠశాలను దాతలసహకారంతో అభివృద్ధి చేస్తానని సంగారె డ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ హామీఇచ్చారు. శనివారం మండల కేంద్రం లోని ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులకు ఐఐటి,జేఈఈ మెడిసిన్ లాంటి పోటీపరీక్షల నిమిత్తం, తన స్నేహితుడైన పారిశ్రామికవేత్త సత్య నారాయణ సహకారంతో రూ. 7లక్షల విలువైన పుస్తకాలను ముఖ్య అతి థిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన స మావేశంలో రూపేష్ మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే 2007వ సంవత్సరంలో ప దవ తరగతి విద్యనభ్యసించానని, ఆనాటి ఉపాధ్యాయుల సహకారాన్ని మరవలేన ని,అలాగే పాఠశాలలో తన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సరస్వతి మాత ను నమ్ముకుంటే లక్ష్మీదేవి అదే వస్తుందని, విద్యార్థులు కష్టపడి పోటీపరీక్షల్లో నెగ్గాలని తెలిపారు. ఈమేరకు పోటీపరీక్షల్లో విద్యార్థులు తమ ప్రతిభను చూపించి, ఆద ర్శంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు పాఠశాలలోని బిల్డింగ్ కంప్యూటర్ ల్యాబ్స్ తదితర వసతులకోసం సత్యనారాయణ రూ. 18లక్షలు, మరో స్నేహితుడై న కరీంనగర్‌వాసి డాక్టర్ ఉదయ్ రూ. 7లక్షల చెక్కును అందజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే చదివి ఐపీఎస్ గా ఎదిగిన రూపేష్ కళాశాల మౌలిక వసతుల కోసం కృషి చేయడం అభినందనీయ మని కలెక్టర్ కొనియాడారు.ఈ సందర్భంగా హసన్‌పర్తి పాఠశాలలో చదువుకొని పోలీస్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు రూపేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అలాగే దాతలు సత్యనారాయణ, డాక్టర్‌ఉదయ్‌లను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సు నీత, పాఠశాల బాలుర బాలికల ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు విజయలక్ష్మి, సు మాదేవి, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పదవీవిరమణ పొందిన జాతీయ అ వార్డు గ్రహీత సముద్రాల రామనరసింహ చారి పాఠశాల అభివద్ధికై చేసిన సేవ లను కొనియాడుతూ శాలువాతో సన్మానించారు.

జాతీయ సమైక్యతకు హిందీ దోహదం : డీఐఈఓ

టెక్రిస్ కళాశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం



నవతెలంగాణ-సుబేదారి

భారత దేశంలో విభిన్న భాషాప్రాంతాల మధ్య సమైక్యతకు, ప్రజల్లో జాతీయతా భావాన్ని పెంపొం దించడానికి హిందీ దోహద పడుతుందని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సు మన్ అన్నారు. సెప్టెంబర్ 14న హిందీ భాషా దినో త్సవం సందర్భంగా వర్ధ న్నపేట మైనారిటీ గురుకు లంలో ఏర్పాటు చేసిన ప్ర త్యేక సమావేశంలో పాల్గొ ని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. భారత జాతీ యోద్యమంలో అఖిల భార తాన్ని జాగృతంచేసి, ఏక తాటిపై నడిపేందుకు హిం దీ భాష ఆనాడు ఎంతగానో దోహదపడిందన్నారు.

గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 343వ అధికరణం 8వ షెడ్యూల్ లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తి స్తూ పొందుపరిచారన్నారు. అప్పటి నుండి ప్రతీఏటా సెప్టెంబర్ 14న హిందీభాషా దినోత్సవమును జరు పుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో సుమారు 80శాతం ప్రజలు హిందీ భాషను మాట్లాడి అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంద ర్భంగా హిందీ భాషదినోత్సవ ప్రాముఖ్యతను, నిత్యజీ వితంలో హిందీ భాష ఏ విధంగా ఉపయోగపడు తుందో ఉదాహరణలతో వివరించారు.

అంతర్జాలంలో హిందీ భాషకున్న ప్రాముఖ్యత వల్ల హిందీ నేర్చుకున్నవారికి మల్టీనేషనల్ కంపెనీలు సైతం అదనపు అర్హతగా ప్రాధాన్యత కల్పిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలువురు హిందీ భాషా సేవకులను సన్మానించారుఈ కార్యక్ర మంలో టెక్రిస్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, హిందీ సేవా భారతి ప్రధాన కార్యదర్శి, పెగడపల్లి జెడ్పీహెచ్ ఎస్ హిందీ స్కూల్ అసిస్టెంట్ బి.చక్రనాయక్, అ ధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి: డీఎస్పీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. శనివారం మండలంలోని తాడిచెర్ల, మల్లారం గ్రామాల్లో గణేష్ మండపాలను కాటారం సిఐ నాగార్జునరావు, కొయ్యూర్ ఎస్సై నరేశ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. ఈనెల 16, 17 తేదీల్లో వినాయక నిమజ్జనానికి చెరువుల్లో, వాగుల్లో విగ్రహాలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమాలు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు మండల యంత్రాగం నిర్దేశించిన ప్రదేశం వరకే అనుమతి మాత్రమే ఉంటుందని, భక్తులు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

నా భూమిని కాపాడండి.. నాకు న్యాయం చేయండి

కంది పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బాధితుడు గుగులోత్ వాలునాయక్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్




తన భూమిని అక్రమంగా లాక్కోవాలని చూస్తున్న అక్రమార్కుడి నుండి తన రెండు ఎకరాల భూమిని కాపాడి తనకు చెందేలా చూడాలని భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి తండాకు చెందిన గుగులోత్ వాలునాయక్ అనే బాధితుడు వేడుకున్నాడు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు వాలు నాయక్ వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా వాలునాయక్ మాట్లాడుతూ భూపాలపల్లి మండలంలోని కొంపల్లి పరిధిలో సర్వే నెంబర్లు 75/1లో 20 గుంటలు, 75/అ లో 1 ఎకరం, 75/ఆ లో 20 గుంటలు, 75/ఇ లో 30 గుంటలు, 75/ఈ లో 20 గుంటల భూమిని తన తండ్రి గుగులోతు నార్యనాయక్ 1984లో కొనుగోలు చేశాడన్నారు. అందులో మా నాన్న వ్యవసాయం కూడా చేశాడన్నారు. 2007లో మానాన్న నార్య నాయక్ మృతి చెందాడని, ఆ తర్వాత మా అన్నదమ్ముల మధ్య కొన్ని తగాదాలు జరిగి మా భూమి వద్దకు తామెవరం వెళ్లలేదన్నారు. 2017 నుండి తాను ఆభూమిలో వ్యవసాయం చేసుకుంటూ వచ్చిన పంటతో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానన్నారు. ఈక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లికి చెందిన బద్రు నాయక్ అనే వ్యక్తి తాను వ్యవసాయం చేసుకుంటున్న భూమి వద్దకు వచ్చి, ఈ భూమి తనదని, మీ నాన్న తనకు అమ్మాడని, నువ్వు ఎవడివి పంట పండించుకోవడానికి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. ఈ క్రమంలో మా నాన్న నార్యానాయక్ అమ్మినట్లుగా పత్రాలు తీసుకురావాలని కోరానని, దీంతో బద్రు నాయక్ మానాన్న అమ్మిన పత్రాలు తీసుకురాగా అందులో ఒక ఎకరం మాత్రమే మా నాన్న నార్యానాయక్ భద్రునాయక్ కు అమ్మినట్టు ఉందని, భద్రు నాయక్‌కు ఇక్కడ కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందన్నారు. కాని రెండు ఎకరాల భూమి మొత్తం నాదేనని నన్ను బెదిరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. బద్రు నాయక్ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో మిగతా రెండు ఎకరాల భూమి కూడా తనదేనని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకుందామని పిలిచినప్పటికీ బద్రు నాయక్ రాలేదని, దీంతో తనకున్న రెండెకరాల భూమిలో కంది పంట వేసుకొని సాగు చేసుకుంటున్నానన్నారు. ఇటీవల బద్రు నాయక్ భూమి వద్దకు వచ్చి పంట వేయడానికి నువ్వు ఎవడివి రా అంటూ బెదిరింపులకు గురి చేస్తూ తన చేనులో ఉన్న కంది పంటను మొత్తం పీకి పారేశాడన్నారు. పంట పెట్టుబడికి రూ.1.60 లక్షలు ఖర్చు అయిందని, పంట పూర్తిగా పండితే సుమారు 8 నుండి 9 క్వింటాళ్ల కంది చేతికి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో తన పంటను పూర్తిగా పీకేసి భూమి మీదకు వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడన్నారు. తన భూమిని అక్రమంగా లాక్కోవాలని ప్రయత్నిస్తున్న అజ్మీర భద్రు నాయక్ నుండి తన భూమిని కాపాడి తనకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వాలు నాయక్ వేడుకున్నారు.

డిస్మిస్ కార్మికులను పట్టించుకున్న నాథుడే లేడు

టీజీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్

నవతెలంగాణ -కోల్ బెల్ట్:



ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, గుర్తింపు సంఘాలు మారినా సింగరేణి డిస్మిస్ కార్మికులను పట్టించుకున్న నాథుడే లేడని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (టీజీఎల్‌బీకేఎస్-ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రగిరి శంకర్ ఆరోపించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 30, 2022 సంవత్సరం లో సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియాలో 46 మందిని డిస్మిస్ చేసిందని నాటి సింగరేణి యాజమాన్యం చుట్టూ, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారని అంతే కాకుండా గత ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, అప్పటి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు టిఆర్ఎస్ ప్రభుత్వంతో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి కండిషన్లు పెట్టి కేవలం 14 మందికి న్యాయం జరిగేలా చేశారు. మిగతా 33 మంది డిస్మిస్ కార్మికులు నడిరోడ్డు పైన పడ్డారని, వారి జీవితాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, మళ్లీ మరో అవకాశం ఇస్తామని చెప్పారు కాని ఇంతలో ఎలక్షన్స్ రావడం వలన ప్రస్తావన పక్కకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నామని , స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కలిశామని, ఎలక్షన్ క్యాంపెన్‌లో భూపాలపల్లికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు డిస్మిస్ కార్మికుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడిచినా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉందని వాపోయారు. సంస్థ సీఅండ్ ఎండి బలరాంనాయక్ దృష్టికి తీసుకువెళ్లినా చూస్తామంటున్నారే కాని వారికి న్యాయం చేసే వారే కరువయ్యారని, అసలు పట్టించుకోవాల్సిన గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మిన్న కుండిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా వెంటనే కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, యాజమాన్యం చొరవ తీసుకొని డిస్మిస్ కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిస్మిస్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆరుమూల యుగేందర్, మేదర శ్రీనివాస్, జమ్మికుంట రమేష్ , దారావత్ రామదాస్ తదితరులు పాల్గొన్నారు.


రీజియన్ లెవెల్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రీజినల్ లెవెల్ ఆటల పోటీల్లో భాగంగా శనివారం ఆర్‌జీ3- భూపాలపల్లి జట్ల మధ్య వాలీబాల్ పోటీలు జరిగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన వాలీబాల్ పోటీలను ఏరియా ఇంజనీర్ కె.రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పోటీలలో భూపాలపల్లి జట్టు ఆర్ జి త్రీ జట్టు పై 25-19, 25-17 స్కోరుతో విజయం సాధించింది. ఈకార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య, గౌరవ క్రీడల కార్యదర్శి శ్రవణ్ కుమార్ (సీనియర్ పిఒ), అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది ఆర్థికసాయం

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :



సింగరేణి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న తోటి ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగికి తోటి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందితోపాటు, ఎస్అండ్ పిసి ఉద్యోగులు కలిసి శనివారం ఆర్థిక సాయం అందించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తు న్నటువంటి పసునూటి నరేష్ కూతురు అనారోగ్య కారణంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఇన్‌ఛార్జ్ కటకం సతీష్ నేతత్వంలో ఎస్అండ్ పిసి సిబ్బందితో కలిసి రూ.4 3,100 వసూలు చేసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ టి.రవి చేతుల మీదుగా నరేష్‌కు అందజేశారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి..



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

లబ్ధిదారులకు రూ.18 లక్షల 98 వేల 500ల విలువ గల చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 60 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.18,98,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు. అనంతరం వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని భూపాలపల్లి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటుచేసిన గణనాధుడికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే స్వయంగా వందలాదిమంది భక్తులకు అన్నదానం చేశారు. ఆవినాయక స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతీ కుటుంబం కూడా దినదిన అభివృద్ధి సాధించాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వివిధ మండలాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మంథనిలో సాఫ్ట్ వేర్ కంపెనీని ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు ప్రత్యేక దృష్టి సారించి, మంథని పట్టణంలో గోదావరిఖని రోడ్డుకు గల గిట్లస్ హట్ వద్ద శనివారం హైదరాబాద్ కు చెందిన సెంట్ లేయన్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచిని ప్రారంభించినట్లుగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడారు. మంథని మారుమూల ప్రాంతంలో సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు రానున్నాయని వాటితో ఈప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళ్ళి నిరుద్యోగుల బాధలు తొలగుతాయన్నారు. త్వరలోనే స్కిల్ యూనివర్సిటీని ఈ ప్రాంతంలో స్థాపించి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి పూర్తి అవగాహన కల్పిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ,ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మీ-సేవా కేంద్రాలకు సాంకేతిక ఆటంకం

పూర్తి స్థాయిలో పరిష్కారం కాని సమస్య

అందుబాటులోకి సగం సేవలు

నవతెలంగాణ-మల్హర్‌రావు.

మండలంలో పలు గ్రామాలకు చెందిన పలువురు మూడు రోజులుగా మీ-సేవా కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. ఓబీసీ, కులం, ఆదాయ, నివాస, కార్మిక కార్డు(లేబర్‌కార్డు) పునరుద్ధరణ(రెన్యూవల్) తదితర ధ్రువపత్రాలు దరఖాస్తు చేసుకోవాడానికి స్థానిక మీ-సేవా కేంద్రాలకు వెళ్తే పని చేయడం లేదని తెలిసి.. మండల కేంద్రానికి వచ్చారు. ఇక్కడా అదే పరిస్థితి. వివిధ ధ్రువపత్రాల కోసం బాధితులు పనులు వదులుకొని కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు మీ-సేవా కేంద్ర నిర్వాహకులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. సేవలు అవసరమైన వారు పదే పదే ఫోన్ చేస్తూ విసిగిస్తున్నారని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి ఈసమస్య వస్తుందన్నారు. మూడు రోజులుగా దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలుగో రోజు శుక్ర, శని వారాలు సగం సేవలు అందుబాటులోకి వచ్చాయి.

అడ్డంకులు ఇవీ..

మీ-సేవా కేంద్రాల్లో రెవెన్యూకు సంబంధించిన పూర్తి స్థాయి సేవలు, సీడీఎంఏ సేవలు, కార్మిక శాఖ కార్డుల దరఖాస్తు, పాత కార్డుల పునరుద్ధరణ, వివాహం, ప్రసవం, మృతులకు, క్షతగాత్రులకు పరిహారం అంతా ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాల్సి ఉంటుంది. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్ నకు సంబంధించిన ఎంకబరెన్స్ సర్టిఫికెట్స్(ఈసీ), పోలీస్ ఠాణాలో ఫిర్యాదులు, నూతన విద్యుత్తు కనెక్షన్లు, పేరు మార్పిడి తదితర సేవలు వీటి కేంద్రంగా జరుగుతున్నాయి. వీటి సేవలు నిలిచిపోయాయి.



మండలంలో 4 మీ-సేవవా కేంద్రాలు ఉండగా ఒక్కో కేంద్రంలో రోజుకు 30 నుంచి 40 దరఖాస్తుదారులకు సేవలం దిస్తుంటారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మీ-సేవా కేంద్రాల్లో 60 వరకు దరఖాస్తులు వస్తు ంటాయి.

ఆరోగ్య బీమా.. వృద్ధులకు ధీమా..

నవతెలంగాణ-మల్హర్ రావు.



నిరుపేద కుటుంబాలకు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత వైద్యం అందించేందుకు బీమా పథకాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల వరకు ఒక్కో కుటుంబానికి వైద్యం కోసం ఖర్చు చేస్తున్నాయి. తాజాగా కేంద్ర మంత్రి వర్గం 70 ఏళ్ల పైబడిన వారికి పేద, ధనిక అనే తేడా లేకుండా వైద్యం కోసం ప్రత్యేక బీమా కల్పిస్తామని నిర్ణయించింది.

విధి విధానాలు..

కేంద్రమంత్రి వర్గం తీసుకున్న నిర్ణయంపై సానుకూలత వ్యక్తమవుతోంది. దీనికి సంబంధించిన విధివిధానాలు ఖరారు కావాల్సి ఉంది. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ద్వారా రూ.5లక్షల బీమాను అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న బీమా విధానాలు అమలు చేస్తారా, కొత్త అంశాలు చేరుస్తారా? అనేది తెలియాల్సి ఉంది. ముఖ్యంగా ప్రైవేటు ఆరోగ్య బీమా, ఈఎస్ఐ వంటివి ఉన్నా కేంద్ర ప్రభుత్వం కొత్త బీమా కూడా వర్తింపజేయనుంది. 70 ఏళ్ల పైబడిన వారిలో రక్తపోటు, మధుమేహం, మోకాళ్ల నొప్పులు వంటి వాటితో బాధపడే వారే ఎక్కువగా ఉంటారు. పక్షవాతం, గుండె జబ్బులు, మూత్ర పిండాల వ్యాధులు, నిర్ణయంతో కంటి చూపు లోపం తదితర సమస్యలుంటాయి. దళిత, గిరిజన, బీసి కుటుంబాలు కాకుండా ఇతర కుటుంబాలలో పేదవారికి ప్రయోజనం చేకూరనుంది.70 ఏళ్ల దాటిన వారు మంథని నియోజకవర్గంలో 13,893 మంది ఉన్నారు.

ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కొవ్వొత్తులతో ఘన నివాళి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న సీతారాం ఏచూరి మర ణం పార్టీ శ్రేణులకు తీరని లోటని సీపీఐ(ఎం) పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు, శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంధు సాయిలు మాట్లాడుతూ సీతారం ఏచూరి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు సీపీఐ(ఎం)పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని, కేవలం సీతారామయ్య ఏచూరి సంతాప సభలు మాత్రమే జరపాలని ఈ జిల్లా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రతి మండలంలో, వార్డులలో సీతారామయ్య ఏచూరి చిత్రపటాలకు నివాళులర్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు ఆకుదారి రమేష్, కడప శేఖర్, మేకల మహేందర్, రజిత, వనపాకల లింగయ్య, లక్ష్మయ్య ఉదయ్, మామిడి రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గణనాథులకు పూజలు.. అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్:



మండల కేంద్రంలోని స్థానిక దుబ్బ గూడెం గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున గణపతి విగ్రహం వద్ద పోటుమల్లారెడ్డి -నిర్మల దంపతులతో పాటు అయితరాజి రెడ్డి -సరోజన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో స్థానిక మహిళ భక్తులు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునికి పూజలు చేశారు. అనంతరం గణనాథునికి పోటు మల్లారెడ్డి - నిర్మల. అయిత రాజిరెడ్డి - సరోజ దంపతులతో కలిసి గణనాథుడికి ఘనంగా నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం విజేత యూత్ క్లబ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఏటాఈ కాలనీ వాసుల సహకారంతో పాటు మండల ప్రజల సహకారంతో ఆ భగవంతుని కృప కలిగి ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. అనంతరం వినాయక నవరాత్రుల దుబ్బ గూడెంలో అయితరాజి రెడ్డి-సరోజన్న దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా శివాజీ చౌక్ లో మాజీ తాజా సర్పంచ్ శ్రీపతి బాబు. మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ కులమతాలకు అతీతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు మండలంలోని సూరారం, అంబటిపల్లి కాళేశ్వరం అన్నారం, పలుగుల, మద్దులపల్లి, ఎలికేశ్వరం, బొమ్మపూర్, బెగులూరు గ్రామాలలో భక్తులకు అన్నదాన ప్రసాదం దాతలు నిర్వాహకులు చేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల మండపాల నిర్వాహకులు దాతలు మహిళభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం జన చైతన్య యాత్ర విజయవంతం చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ల్యాందల్ల గట్టన్న

నవ తెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 16న జయశంకర్ జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ల్యాందల్ల గట్టన్న పిలుపు నిచ్చారు శనివారం జిల్లా కేంద్రంలో విలేకరులతో గట్టన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) ఆధ్వర్యంలో 16న సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుజ్యోతిరెడ్డి హాజరు అవుతున్నారని తెలంగాణ మలి దశ ఉద్యమకారులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ల్యాందల్ల గాట్టయ్య, జోగుల సమ్మయ్య తెలంగాణ ఉద్యమకారులు, జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్, ఎండి.బాబర్ పాషా, దొంగల రాజేందర్, పున్నం రవి, చికుర్తి దేవేందర్, సత్యనారాయణ సట్ల, పెంట సదానందం యాదవ్ పొలవేని అశోక్‌యాదవ్, చికుర్తి భానుమూర్తి, వివిధ మండలాలకు చెందిన మలిదశ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మేడిగడ్డ లక్ష్మిబ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండలంలోని మేడిగడ్డ లక్ష్మిబ్యారేజీ వరద తగ్గుము ఖంపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు తగ్గడంతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత, గోదావరి నదులు ప్రభావం తగ్గాయి. దీంతో 5 లక్షల 93 వేల 700క్యూసెక్కుల వరద రాగా, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని డీఈ సురేష్ తెలిపారు. ప్రవాహ తీవ్రతను భారీ నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రవాహ తీవ్రత మరింత తగ్గే అవకాశం ఉందని, కాళేశ్వరం గోదావరి వద్ద క్రమక్రమంగా తగ్గుముఖం పడుతుందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి..

నవతెలంగాణ-రేగొండ

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరి కొత్తపల్లి మండలంలోని నిజాంపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ అశోక్(40) తన భార్య ఉమాదేవి తో కలిసి తన భూమి వద్దకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకుని తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో స్నానం చేసి ఇంటి ముందున్న ఇనుప వైరుపై ఉన్న లుంగీలు తీస్తున్న క్రమంలో ఒక్కసారిగా వైరుకు కరెంటు సరఫరా కావడంతో అది తగిలి అశోక్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తన భార్య ఉమాదేవి తెలిపారు. కాగా మృతుని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేగొండ ఎస్సై ఎస్. సందీప్ కుమార్ తెలిపారు.

అథ్లెటిక్స్ పోటీల్లో... మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-రేగొండ



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రేగొండ మండలం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని సత్తా చాటారు. లాంగ్ జంప్, షార్ట్‌పుట్ విభాగాలలో పాఠశాలకు సంబంధించిన కే.అరవింద్ విద్యార్థి 60 మీటర్లు, 600 మీటర్ల విభాగంలో మొదటి బహుమతిని, షార్ట్ పుట్ లో రెండవ బహుమతిని సాధించారు. జి.గణేష్ అనే విద్యార్థి కూడా లాంగ్ జంప్ విభాగంలో మొదటి బహుమతి ఏ.రామకృష్ణ లాంగ్ జంప్ లో రెండవ బహుమతి, బి.సాయికుమార్ 600 మీటర్లు మూడవబహుమతి, డి.విష్ణు లాంగ్ జంపులో మూడవ స్థానంలో బహుమతి సాధించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అలుబోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్, చేను రాజేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఎంజీఎం హైస్కూల్‌లో.. హిందీ దివస్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు హిందీ పాటలు, నృత్యాలతో పాటు లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీ ఏర్పరిచి ప్యూర్ హిందీ మాట్లాడుతూ హిందీ విభాగంలో ఉపన్యసించిన విద్యార్థులకు రాజ్ భాషా కీర్తి పురస్కార్ అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో అఖిలభారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష సహాయపడిందని సంస్కృతి, ప్రాంతీయ, భాష వైవిధ్యాలకు గుర్తుగా జరుపుకోవడం ఆనందదాయకంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, హిందీ భాష సీనియర్ ఉపాధ్యాయులు మహమ్మద్ జానీ, స్వప్న తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టు లు పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహా ముత్తారం మండలంలోని రేగులగూడెం వినాయక మండపం వద్ద ఉన్న భక్తులకు శనివారం రేషన్ డీలర్ మానేటి కిరణ్ కుమార్ "టీషర్ట్స్ "పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు భక్తులు క్రీడాకారులు ఆయనను అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

- ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-లింగాలఘణపురం/జనగామ కలెక్టరేట్

గణేష్ నిమజ్జనం కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నిమజ్జన సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ సీపీ అంబర్‌కిశోర్‌ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను సీపీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. నెల్లుట్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి ఎటువంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్తు, నీటిపారుదల, రోడ్లు భవనాలు, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రాంగణంలో లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని, అలాగే విగ్రహాలు తీసుకుని వచ్చే రహదారిలో కూడా లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బ్యారికేడ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారుల తోపాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని, క్రేన్ లను తెప్పిస్తున్నామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ అధికారులకు సూచనలు ఇస్తూ అపశ్రుతులకు తావు లేకుండా వినాయక నిమజ్జనం సాఫీగా ముగియాలని తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంట డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ ఏసీపీ పార్థసారథి, తదితర పోలీస్ శాఖ, నీటిపారుదల రోడ్లు భవనాల శాఖ అధికారులు, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామకు నర్సింగ్ కళాశాల : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామకు నర్సింగ్ కళాశాలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నరసింహకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో హడావిడిగా కొన్ని మెడికల్ కళాశాలకు, నర్సింగ్ కళాశాలకు మంజూరు చేసి కనీస వసతులు, అధ్యాపకులు లేకుండా పేరుకు మాత్రమే మంజూరు చేసి ప్రజలను తప్పుదో పట్టించారని, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి అంతా పైన పటారం-లోన లొటారం అన్న మాదిరిగా ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ప్రజలకు ఏం కావాలో కచ్చితంగా అమలు అయ్యే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు.

నర్సింగ్ కళాశాల ఇచ్చినందుకు జనగామ జిల్లా ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు బిజెపి కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదులో పాలకుర్తి నియోజకవర్గంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుంపలసంపత్, సుకన్య కోటేశ్వర్, కమ్మగాని శ్రీకాంత్, కడుదుల నిరంజన్, కమ్మ గాని శ్రీకాంత్, భాగాల నవీన్‌రెడ్డి, ఐరెని రామారావు, రాణ ప్రతాప్, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, పబ్బ సంతోష్‌లు పాల్గొన్నారు..

గణపతికి ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు గణపతి పూజ లో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్‌ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల నాయకులు జక్కుల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలను అందించిన కౌన్సిలర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల లబ్ధిదారులకు 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రాంచంద్రం ధ్రువీకరణ పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరాసరఫరాల శాఖ మంత్రి ఉత్త కుమార్ రెడ్డి ఇచ్చిన సందేశ పత్రాలను కూడా వారికి అందించారు. అభయ హస్తం పథకం ద్వారా 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్ అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వ అమలు చేస్తుందని, మహిళా సాధికారత ముఖ్యంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడానికి కాలుష్య రహిత వంట చేసేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆసందేశంలో పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి గత మూడేళ్లసగటు వినియోగ ఆధారంగా ఎల్పిజి సిలిండర్లు అందజేస్తారని, ఆ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్యులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

గణపయ్య సన్నిధిలో మహా అన్నదానం

నవతెలంగాణ-పాలకుర్తి

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యూత్, రాజీవ్ చౌరస్తాలో గజానన ఉత్సాహ కమిటీ, ఎస్ రెడ్డి కాలనీలో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మహా అన్నదాన కార్యక్రమానికి అన్నప్రసాద దాతలు రామగిరి ప్రవంతి-నాగరాజు, సలేంద్ర రమ-సోమన్న దంపతులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో గజానన ఉత్సాహ కమిటీ గౌరవ అధ్యక్షులు కట్టబత్తిని సోమేశ్వర్, అధ్యక్షులు సమ్మయ్య నవ చైతన్య యూత్ నిర్వాహకులు మామిండ్ల శివప్రసాద్, బతహరి, హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాల్లో మాజీ జెడ్పీటీసీ పూజలు

లింగాలఘణపురం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో మాజీ జెడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, దిలీప్ రెడ్డి , లోకుట్ల ప్రవీణ్ , నీలం మోహన్ , దుసరి గణపతి, బొల్లంపల్లి నాగేందర్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు , బూడిద రాజయ్య, కాటం కుమార్ , బూడిద సదానందం, బుషిగంపల ఆంజనేయులు, బస్వగాని అనిల్ , ఫిషర్ రా జు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం వద్ద మహిళల కుంకుమ పూజ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



గణేష్ మండపం వద్ద మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. కలెక్టరేట్‌కు అత్యంత సమీపంలోని గణేష్‌టౌన్ షిప్‌లో కొలువైన గణనాథుని ఎదుట కాలనీలోని మహిళలు వైభవంగా ఈ పూజను కొనసాగించారు. బ్రాహ్మణోత్తముడైన దత్తు అయ్యగారు మహిళలతో ఈ పూజను వైభవంగా చేపించారు. కాలనీ ప్రెసిడెంట్ సుధీర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు కుర్రేముల మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నలుసాని తిరుపతిరెడ్డి, కోశాధికారి కొర్రెముల లక్ష్మణ్ గౌడ్ తదితరుల నేతృత్వంలో జరిగిన కుంకుమ పూజ ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. వినాయక పర్వదినం సందర్భంగా కాలనీవాసులు భారీ గణనాథున్ని ప్రతిష్టించుకొని నవరాత్రులు పూజలు ఉదయం, సంధ్యా సమయాల్లో కొనసాగిస్తున్నారు. కుంకుమ పూజలో జున్నుతుల లత, అనిత, మాధవి సంధ్య, సజన, కుర్రేముల లత తదితర మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకువెళ్లడమే ఏచూరికి ఘననివాళి

- సీపీఐ(ఎం) నాయకులు బూడిద గోపి



నవతెలంగాణ-జనగామ

ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకపోవడమే ప్రజానేత సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికిచ్చే ఘనమైన నివాళిఅని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బూడిద గోపి అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని వెంకన్నకుంటలో పాము కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి బూడిద గోపి కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు ఆకుల లక్ష్మయ్య, జనగామ జాక్ నాయకులు మంగళంపల్లి రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో బూడిద గోపి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ పీడిత, తాడిత ప్రజల ఆశాజ్యోతి కమ్యూనిస్టు యోధుడు సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడని ఆయన సేవలు భారతదేశం మరువదన్నారు. ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి చదువుకునే రోజుల్లో దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపైన నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్న ఇందిరా గాంధీ పరిపాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు చేపట్టాడన్నారు. విద్యార్థి దశ అనంతరం ఈదేశంలో కార్మికుల, కర్షకుల, కష్టజీవుల మహిళా, యువజన, రైతు, ఉద్యోగ రంగాలవారీగా అనేక ఉద్యమాలను నిర్మించాడని గొప్ప ప్రజానాయకుడన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారికి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు.

ముఖ్యంగా దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడినప్పుడే ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు కావడానికి అవకాశం ఉంటుందని చాటి చెప్పిన మహానుభావుడన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణకు పార్లమెంటు వేదికగా అలాగే పార్లమెంట్ యేతర పోరాటాలను నిర్మించాడని తెలిపారు. దేశంలో ఏక పార్టీ గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా 1996లో యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వాన్ని, ఆతరువాత 2004 సంవత్సరం యూపీఏ ప్రభుత్వాన్ని తీసుకురావడంలో ఏచూరి కీలక భూమిక పోషించారని అని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. అలాగే దేశంలో రిటైల్ రంగంలో విదేశీ పెట్టుబడులను అడ్డుకోవడంలో ఏనలేని కృషి చేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో రెండు పర్యాయాలు పార్లమెంటు ఎగువ రాజ్యసభలో విశేష కృషి చేసి ప్రజాపక్షం నిలిచారని తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేరు గడిచారని ఈకాలంలో మతోన్మాద ఫాశిస్టు విధానాలను ఎండగట్టి దేశంలో లౌకిక విలువలను ప్రజాస్వామ్యాన్ని ఫెడరలిజాన్ని కాపాడడం కోసం మతోన్మాద పాలకుల విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష శక్తులను లౌకిక శక్తులను అభ్యుదయ భావవాదలను సమీకరించడంలో ముందు వరసలో ఉన్నారని వివరించారు. తను జీవించినంత కాలం ప్రజా ఉద్యమాలకే ప్రజల కోసమే సమయం కేటాయించారన్నారు.

అలాగే తన మరణానంతరం తనభౌతికకాయం మూఢ విశ్వాసాలలో అగ్నికి ఖననం కావద్దని, మట్టిలో పూ డ్చి పెట్టవద్దని తన భౌతిక పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఇవ్వాలని కోరుకున్న గొప్ప మానవతావాది సీతారాం ఏచూరి అని కొనియాడారు. కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకపోవడమే వారికి ఇచ్చే ఘనమైన నివ్వాలని అన్నారు.

ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి మునీర్, సిలివేరు రాజయ్య, కందులరమ, పాము అంజమ్మ, వార్డు ప్రజలు అమర మంగామ్మ, జయమ్మ, వెలిశాల యాదగిరి, ధర్మయ్య, జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్నా తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డుల కోసం పేదల ఎదురుచూపులు





నవతెలంగాణ-జనగామ

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఆనాటి నుండి నేటి వరకు అర్హులైన పేద ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. పిల్లలకు పిల్లలు పుట్టిన కొత్త రేషన్ కార్డులకు మోక్షం కలగడం లేదు. దీంతో వారికి అవసరమైన ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు, రేషన్ తదితర వస్తువులను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో ఇప్పటివరకు వేలసంఖ్యలో కొత్త రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అవిఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురుచూ స్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 161145 రేషన్‌కార్డులు ఉండగా దీని ద్వారా 485503 మంది లబ్ధిపొందుతున్నారు. ఈ కార్డుల ద్వారా ప్రతినెల జిల్లాలో 2400. 441 మెట్రిక్ టన్నుల బియ్యం లబ్ధిదారులకు అందుతుంది.

కొత్త కార్డుల కోసం 37,487 దరఖాస్తులు

కొత్త రేషన్ కార్డుల కోసం అనేకమంది దరఖాస్తు లు చేసుకొని ఎదురుచూస్తున్నారు. 2016 నుండి నేటి వరకు కొత్త రేషన్ కార్డులకు మోక్షం లేదు. జిల్లాలో మొత్తం 37487 దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తే 134638 మంది అరువులు లబ్ధి పొందుతారు. వీరిలో కొత్తగా పేరు నమోదు తో పాటు, కంప్యూటర్ తప్పు వల్ల తొలగించబడ్డ తమ దరఖాస్తులను సరి చేయుచుటకు, పెళ్లి చేసుకున్న జంటలు, వారికి కలిగిన సంతానం తదితరులు దరఖాస్తులు చేసుకున్నారు.

కొత్త కార్డుల కోసం ఎదురుచూపు

2016లో దరఖాస్తులు చేసుకునే కొత్త కార్డుల కోసం అనేకమంది అర్హులైన పేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ నేటికీ మోక్షం కలగడం లేదు. కొత్త రేషన్ కార్డులు రాకపోవడం ద్వారా పేద ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేద లబ్ధిదారులు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా కార్డులు వస్తాయా అనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఎన్నికల హామీలు ఏమాయే....

ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రాగానే దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ దిక్కేలేదు.

పైగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం అర్హతలు నిర్ణయించేందుకు ఎమ్మెల్యే ఎంపీల అభిప్రాయాలను సేకరించే పనిలో పడింది. కానీ నేటికీ అభిప్రాయ సేకరణ తుదిదశకు చేరుకోలేదు. దీంతో కొత్త రేషన్ కార్డుల జారీ మరింత అలస్యం అవుతుందేమోనని దరఖాస్తుదారుల ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదు : సరస్వతి, జిల్లా సివిల్ సప్లై అధికారిణి

కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే నిబంధనల మేరకు అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ముందుకువెళతాం.

దరఖాస్తు చేసి ఎదురు చూస్తున్నాం : భోగం అనూఫ్ కుమార్, అక్క రాజు పల్లి, తరిగొప్పుల



రేషన్ కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసి ఎదురు చూస్తున్నాం. సంవత్సరాలు గడుస్తున్న మోక్షం లేదు. ప్రభుత్వాలు మారినా మాకు రేషన్ కార్డు రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి. రేషన్ కార్డు లేకపోవడం ద్వారా రేషన్ సరుకులతో పాటు ఆదాయ సర్టిఫికెట్లతో విద్యార్థులు స్కాలర్షిప్ష ఉపకార వేతనాల తో పాటు పలు లబ్ధిని పొందలేకపోతున్నాం. ఎప్పుడు ఇస్తారు అని ఎదురు చూస్తూనే ఉన్నాం.

బచ్చన్నపేట ప్రభుత్వాసుపత్రిలో అందని వైద్యసేవలు

- రాత్రి వేళల్లో అందుబాటులో ఉండని వైద్యులు
- ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు
- సమయపాలన పాటించని సిబ్బంది, వైద్యాధికారులు
- ఉన్నతాధికారులు స్పందిస్తేనే మార్పు సాధ్యం
- ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ-బచ్చన్నపేట

పేదలకు వైద్యసేవలను అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న ప్రజలు చికిత్సకోసం బచ్చన్నపేట ప్రభుత్వాసుపత్రి వస్తే వైద్యం అందించే పరిస్థి లేకుండా పోతుండడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. శనివారం సీపీఐ(ఎం) బృందం ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా ఉందన్నారు. పేరుకు మాత్రమే పదోన్నతి పొందిన ఆసుపత్రిగా కాగితాలలో ఉంది తప్ప కనీస సౌకర్యాలు అందక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిపోను వైద్యులు, సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. హాస్పిటల్లో ఉన్న సీసీ కెమెరాలు ఏ ఒక్కటి కూడా పనిలో లేవన్నారు.

రాత్రి సమయంలో విధుల్లో డాక్టర్ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డాక్టర్లను నియమించి రాత్రి సమయంలో అత్యవసర వైద్యం అందించాలన్నారు. రోగులకు పరీక్షలు చేయడానికి సరిపడా పరికరాలు లేకపోవడం వలన ఏ ఒక్క టెస్టు ఇక్కడ జరగడం లేదు అన్నారు. బయోమెట్రిక్ సిస్టం వచ్చి నెలలు గడుస్తున్నా వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. వెంటనే బయోమెట్రిక్ సిస్టమును ఉద్యోగులు సిబ్బంది ఉపయోగించి క్రమశిక్షణ పాటించాలన్నారు. ఆసుపత్రిలో ఉద్యోగుల వివరాలతో కూడిన పట్టికను ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ సంబంధిత అధికారులు ఆసుపత్రిపై దృష్టిసారించి నిధులు కేటాయించి సరైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్యం కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ భైరవని బలరాం అన్నెబొయిన రాజు తాడెం రాములు. గంగరబోయిన సమ్మయ్య బోదాస్ సుధాకర్ గుండె రవి నరసింహస్వామి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో జేసీబీ దగ్ధం

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర క్రాస్ రోడ్డు వద్ద ఓ జేసీబీ వాహనం షార్ట్ సర్క్యూటీతో దగ్ధం అయిందని శనివారం పోలీస్ స్టేషన్లో భాదితుడు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఏ సురేష్ తెలిపాడు. భాదితుడు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై మాట్లాడుతూ పీచర గ్రామానికి చెందిన మంతపురి ఆశోక్ కు చెందిన జేసీబీ వాహనం శుక్రవారం పని చేసిన అనంతరం రాత్రి ఓ పౌల్ట్రీ ఫామ్ వద్ద పెట్టి ఇంటికి వచ్చారు. శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి వాహనం పూర్తిగా షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోయి ఉందని ఆశోక్ ఫిర్యాదుమేరకు కేసు రిజిస్టర్ చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు .

టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

టీపీటీఎఫ్ జనగామ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా యం.గణేష్, ప్రధాన కార్యదర్శిగా యం.కనకయ్య, ఉపాధ్యక్షులుగా ఏ.సత్తిరెడ్డి, ఎస్.సత్య వర్ధన్ రెడ్డి, యు.వసంత, పి.మధు, శివకుమార్, కార్యదర్శులుగా ఎ శ్రీధర్, రవికుమార్ ఉమాదేవి, పి.సతీష్ , యం.శివ కుమార్ , జిల్లా కౌన్సిలర్స్ గా ఏ.రాజారెడ్డి, ఎస్.శివకుమార్, శారదమ్మ , యం. రమేష్, శ్రీనివాసు, ఆడిట్‌కమిటీ కన్వీనర్ గా ఎండి.తహసీన్ లు ఎన్నికయ్యారు.

ప్రజలకు హామీ పత్రాల పంపిణీ

నవతెలంగాణ-బచన్నపేట

ప్రజా పాలన సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడూరు మహాత్మ చారి ఆధ్వర్యంలో ఎంపీడీవో మల్లికార్జున్ చేతుల మీదుగా మహిళలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నరసింహ చారి మరియు మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య ,చెరుకూరి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, దాచేపల్లి రాజయ్య ,దేవరకొండ రమేష్, సూత్రం రమేష్ ,ఈదులకండి వెంకటరెడ్డి ,గుర్రపు బాలరాజు, కిష్టయ్య, డీలర్లు జిల్లా బుచ్చయ్య, కొత్తపల్లి రాజమౌళి ,పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనమండ్ల ఝాన్సీరెడ్డి .నవతెలంగాణబిదేవరుప్పుల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని,క్రీడలు మానసిక ఉల్లాసంను కల్గిస్తాయని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2024 స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డికి ఎన్ సిసి విధ్యార్థులు ఘన స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో డీఈఓ రాము ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి ,కాడబోయిన గణేష్ ,ఓడపల్లి రవీందర్ ,మహ్మద్ రసూల్ ,భువనగిరి యాకస్వామి ,పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్‌ట్రైన్‌పై రీల్స్ చేస్తుంగా ప్రమాదం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాజీపేట కడిపికొండ రాంనగర్ సమీప రైల్వే ట్రాక్‌పై ఆగివున్న గూడ్స్ రైలు మీదకు ఎక్కిన ఆకతాయి యువకుడు సెల్ఫీలు దిగుతూ, రీల్స్ చేస్తున్న క్రమంలో హై టెన్షన్ కరెంట్ వైరుకు తగలడంతో 70శాతం కాలిపోయాడు. గమనించిన కొందరు 108 వాహనానికి సమాచారం అందించగా చికిత్సనిమితంతం వరంగల్ ఎంజీఎం కు 108 లో తరలించారు.





సొసైటీ పరిధిలో రూ.4 కోట్ల 58 లక్షల 80 వేల రుణమాఫీ
సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

గూడూరు సొసైటీ పరిధిలో 740 మంది రైతులకు గాను రూ.నాలుగు కోట్ల 58 లక్షల 80 వేలు రుణమాఫీ అయినట్లు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి తెలిపారు. శనివారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సొసైటీ సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. మండలంలో మొత్తం 1240 మంది రైతులకు రూ.7కోట్ల 45 లక్షల రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రుణమాఫీలో సగం మందికి పైగా రుణమాఫీ వల్ల మాఫీ అయినట్లు పేర్కొన్నారు. 2020లో చెన్నారావుపేట మండల సొసైటీ పరిధి నుండి గుండెంగ, మదనపురం, గాజుల గట్టు, గూడూరు సొసైటీలో విలీనమయ్యారు కాని వారు గూడూరు సొసైటీలో సభ్యత్వం లేదని తెలిపారు. అందరి రైతులకు న్యాయం జరగాలంటే మండలానికి మరో రూ.నాలుగు కోట్లు కావాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు. ఈసమావేశంలో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు నల్లమాస యాకయ్య తవ్వల జైపాల్, కత్తి కృష్ణ. కందిక జయపాల్, ఎస్‌కే. యాకుబ్ పాషా, దొనికల ఏకాంబరంలు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు







టీపీటీఎఫ్ తొర్రూరు మండల శాఖ సర్వసభ్య సమావేశం టీపీటీఎఫ్ భవన్ తొర్రూర్‌లో కొలుపుల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగింది. అనంతరం ఎన్నికకు ఎన్నికల అధికారిగా పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా బి.రమేష్‌లు వ్యవహరించారు. ఎన్నికల్లో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. అధ్యక్షులుగా కొండం జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా కొలుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కాటం అనంతరెడ్డి, పాండుల వెంకటేశ్వర్లు, కే జ్యోతి, కార్యదర్శులుగా పి.శ్రీనివాస్, ఏ జ్యోతి, బి.యాకమధు, ఎం.సోమేశ్వర్, జిల్లా కౌన్సిలర్లు గా తండా ప్రభాకర్, సూరం ఉపేందర్‌రెడ్డి, ఎం.సబియాభాను, భోగ సంపత్, జి.బాబు నాయక్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి.శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సిహెచ్.స్వామి, అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా ఎస్.వీరస్వామి, జీవోల కమిటీ కన్వీనర్‌గా పి.ప్రవీణ్ కుమార్, కల్చరల్ కమిటీ కన్వీనర్ ఐ. కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. ఈఎన్నికకు సహకరించిన సభ్యులకు, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీపీటీఎఫ్ ముందుంటామని , ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీ వెంటనే ప్రకటన చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- దంతాలపల్లి





టీపీటీఎఫ్ మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ ఎన్నికకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుంచు శ్రీశైలం, పి.విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. దంతాలపల్లి మండల నూతన అధ్యక్షులుగా తల్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, నర్సింహులపేట మండల అధ్యక్షులు వై.క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి ఏనమల శ్రీనివాస్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వరద బాధితులకు అండగా.హరీష్ నాయక్
150 క్వింటాళ్ల బియ్యం అందజేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం "స్టేషన్"లో రామ్ మందిరం, పాత బజార్ లోని వరద బాధితులకు 150 కింటాళ్ల బియ్యాన్ని కేసముద్రం మండల మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్‌నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మార్వో, ఎస్సైల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీఆగే మంజుల వెంకన్న, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సుధాకర్, తరాల వెంకన్న, లలిత, గుంజ సంతోష్, మిట్ట బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, గడుపుల జలేందర్, నజీర్, రాథోడ్ అనిల్‌లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హెల్త్ క్యాంపులు..


నవతెలంగాణ -మరిపెడ



వరద ముంపు ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు కొనసాగుతున్నాయని, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవినాయక్ తెలిపారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో వరద ముంపు గ్రామలైన సీతారాం తండా, బాలిం ధర్మారం, ఉల్లేపల్లి గ్రామాలతో పాటు వీరారం గ్రామంలో మరిపెడ మున్సిపాలిటీ కొత్త తండాలో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ శిబిరాల్లో మొత్తం 150మందికి పరీక్షించి మందులు పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సూపర్‌వైజర్ కృష్ణ, లక్ష్మి కుమారి నర్సయ్య, ఏఎన్ఎంలు బొడ తులసి, పద్మ రాములమ్మ, ఝాన్సీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాత్విక్ పుట్టినరోజు వేడుకలు
ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్లకు అన్నదానం

నవతెలంగాణ -మరిపెడ



గుడిపూడి మంజుల నవీన్ రావు తనయుడు 'సాత్విక్ రావు' పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో దాదాపు 25 మంది పేషెంట్లకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా వారియర్స్ చిదుముల సంతోష్, పట్ల వంశీ, గంగరబోయిన రఘు, సంతు, కార్తీక్, చందూ తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లి రవిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలంలోని రాంపురం గ్రామంలో గత కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ వరంగల్ రోహిణి ఆస్పత్రి యందు చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన రాంపల్లి రవిని మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు అయూబ్, రాంపల్లి వెంకన్న, చిర్ర చంద్రయ్య, రాంపల్లి రంజిత్, రాంపల్లి బుచ్చి రాములు, రాంపల్లి శ్రావణ్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉస్మానియా యూనివర్సిటీలో (గ్రౌండ్) లో ఈనెల 19, 20వ తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ మీట్‌కు మహబూ బాబాద్ జిల్లా స్థాయిలో క్రీడాకారులను ఎంపిక చేసినట్లు మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి భాష నాగమణి తెలిపారు. శనివారం మహబూబాద్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో సౌత్ జోన్ అథ్లెటిక్ డిస్టిక్ మీట్ ను మహబూబాద్ జిల్లా ఎస్పీ కె.సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ ప్రారంభించారు. ఈమీట్‌లో మహబూబాబాద్‌లో దాదాపు 350 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. వివిధ కేటగిరీలలో (యూ14, యూ16, యూ18, యూ20,) నిర్వహించి అందులో సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మాజీ జెడ్పిటిసి నాయకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు శోభన్‌బాబు కార్యదర్శులు గాంధీ వీరన్న, దాక్షి నాయక్, దానాజీ సింధు, వర్మ రాణి, పద్మావతి, స్వప్న, వెన్నెల కృష్ణ, కుమార్, స్వామి, వ్యాయామ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరంతర పోరాట యోధుడు సీతారాం ఏచూరి







ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకపోవడమే వారికిచ్చే ఘనమైన నివాళి.
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆకుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

భరతమాత ముద్దుబిడ్డ పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి కమ్యూనిస్టు యోధుడు సీపీఐ(ఎం) ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడని ఆయన సేవలు భారతదేశం మరువదని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. శనివారం కొరవిలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. ఈసందర్భంగా వారి చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మలేడి కోటయ్య, సీపీఐ(ఎం) నాయకులు కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్, గంధసిరి జ్యోతి బస్సు, కొలిపాక వీరెండర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన సంతాప సభలో రాజు మాట్లాడుతూ ఏచూరి జీవించినంత కాలం ప్రజా ఉద్యమాలకే ప్రజల కోసమే సమయం కేటాయించాడని అలాగే తన మరణానంతరం తన భౌతిక కాయం మూఢవిశ్వాసాలలో అగ్నికి కణనం కావద్దని మట్టిలో పూడ్చి పెట్టవద్దని తన భౌతిక పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఇవ్వాలని కోరుకున్న గొప్ప మానవతావాది సీతారాం ఏచూరి, అని కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకపోవడమే వారికి ఇచ్చే ఘనమైన నివ్వాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సరోజ, వినోద, మల్లమ్మ, నాగమణి, అరుణ నాగమ్మ గంగరబోయ్న రాము ఉప్పమ్మ భాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్:

సీతారాం ఏచూరి మరణం దేశంలోని ప్రజలకు, కార్మిక లోమానికి తీరని లోటని సీఐటీయూ నాయకులు కుంట ఉపేందర్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల భవనంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి సంతాపాన్ని తెలియజేశారు. ఈసందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ కార్మికులకు కష్టజీవుల సమస్యల పై ఏచూరి అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట నాగన్న, బిందు, సంపూర్ణ, మల్లయ్య, సుధాకర్, కృష్ణవేణి, సైదులు, శ్రీను, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్:

సామ్యవాదం, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ కోసం సీతారాం ఏచూరి పనిచేసారని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏచూరి సస్మరణ సభలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ చరిత్రలో మతోన్మాదుల ప్రమాద ఘంటికలు అడ్డుకునేందుకై సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటులో, ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ పరిరక్షణ చట్టాలు రూపకల్పన లో కీలకపాత్ర పోషించిన ఘనత కామ్రేడ్ ఏచూరిదేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మహబూబాబాద్, కురవి మండలాల బాధ్యులు, సీనియర్ నాయకులు బి. కృష్ణమూర్తి, జి.సంజీవ, ఎం.ప్రవీణ్, కె.శ్రీనివాస్, కె.రాజశేఖర్, పి.లక్ష్మయ్య రాజు, బాబు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్:

సీతారాం ఏచూరి మరణం దేశంలోని ప్రజలకు, విద్యార్థి లోమానికి తీరని లోటు అని మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్ అన్నారు .ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల భవనంలో సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు.. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పై ఏచూరి అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ జేఎన్‌యూ యూనివర్సిటీ విద్యార్థుల తరుపున పెద్ద ఎత్తన పోరాడారన్నారు. ఎస్ఎఫ్ఐ సంఘంలో జాతీయ అధ్యక్షుడిగా మెదటి సారి తెలుగు వ్యక్తిగా ఎన్నికైంది ఏచూరి అని అన్నారు..ఆయన ఆశయాల సాదన కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్లు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతిబసు, కన్వీనింగ్ కమిటీ సభ్యులు వీరెందర్, రాకేష్ నాయకులు సురేష్, ప్రణయ్, మహేష్, వినయ్,ప్రణయ్, ప్రమోద్, వినోద్‌లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే నిండు ప్రాణం బలి
మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్
సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య కారణంతోనే ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన తొర్రూరులో చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తుల కథనం ప్రకారం కంఠాయపాలెం గ్రామానికి చెందిన ఈరబోయిన రమేష్(35) రోజు మాదిరిగానే తన విధుల్లో భాగంగా తొర్రూర్ ఎంపీడీవో కార్యాలయానికి విధులు ముగించుకొని శుక్రవారం ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఎదురుగా వాహనం రావడంతో సైడ్ తీసుకోనే క్రమంలో మున్సిపల్ సిబ్బంది రోడ్డు మీద వడేసిన వరుపు, చెత్త తగలడంతో క్రింద పడిపోయాడు. తలకు తీవ్రమైన గాయమై రక్తస్రావం వస్తున్న క్రమంలో 108 అంబులెన్స్ లో ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కాని పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడని వారు తెలిపారు. శనివారం కుటుంబ సభ్యులు గ్రామస్తులు, బీఆర్ఎస్, సీపీఐ(ఎం) నాయకులు తదితరులు స్థానిక గాంధీ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ధర్నా లో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లం అశోక్‌లు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వీరబోయిన రమేష్ మృతికి కారణం మున్సిపల్ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్య కారణంగా ఒక నిండు ప్రాణం బలిగొన్నదని వారన్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో చెత్తను తరలించడానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకొని పోసుకోవాల్సి ఉండగా, రోడ్డుకు ఇరువైపులా పోయడం ద్వారా ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. ఈక్రమంలోనే ట్రాక్టర్‌పై నుండి పడిపోయిన చెత్తాచెదారాన్ని చూసుకోకుండా వెళ్లిపోవడంతో ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులు వహిస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్గేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు కనీసం మున్సిపాలిటీకి ప్రత్యేకమైన డంపింగ్ యార్డ్ లేక రహదారుల వెంబటి సమీపంలోని గ్రామాలలో పోయడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతునికి భార్య రచన, ఇద్దరు కూతుర్లు మాన్విత, ఆరాధ్యలు ఉన్నారని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించే వ్యక్తి మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు, గ్రామస్తులు ప్రజలు కోరుతున్నారు.

కేసు నమోదు: ఎస్సై జి.ఉపేందర్

కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ శాఖ పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఉపేందర్ తెలిపారు. కేసు విచారణ పూర్తయిన తర్వాత బాధ్యులు ఎవరో తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదంలో.. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ (35) శుక్రవారం రాత్రి మండల పరిషత్ కార్యాలయంలో విధులు ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో తొర్రూర్ మున్సిపాలిటీ అధికారులు రోడ్డు పక్కన చెత్తను డంపింగ్ చేయడంతో ఆ డంపింగ్ లో వచ్చినటువంటి చెత్త లో పరుపు రోడ్డుపైకి రావడంతో రమేష్ వెళుతున్న టూ వీలర్ బైక్ సైడ్ స్టాండ్‌కు పరుపు తగలడంతో బండి స్కిట్ అయి రోడ్డు మీద పడడంతో తలకు బలమైన గాయం తగిలి తొర్రూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉండడంతో కుటుంబం వీధిన పడింది. తొర్రూరు మున్సిపాలిటీ అధికారులు తప్పిదం వల్లే మా గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ చనిపోయాడని గ్రామస్తులు తొర్రూర్‌లోని వరంగల్-ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు. మృతుని కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గంజాయి రవాణ చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-నెల్లికుదురు

అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం పరుచుకొని ఒక బైక్ ను సీజ్ చేసినట్లు తొర్రూర్ సిఐ జగదీష్ తెలిపారు. మండల కేంద్రంలోని తొర్రూర్ కేసముద్రం వెళ్లే క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు ఎస్సై రమేష్ బాబు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనం పై గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగిందని తెలిపాడు. శనివారం ఉదయం సమయం 09.00 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ నుండి నెల్లికుదురు మీదుగా తొర్రుర్ వైపు ద్విచక్ర వాహనం లోని సీటు కింద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నరేంద్ర కిల్లా, బాపన్ రాయ్ అనే ఇద్దరు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది.వారి వద్ద నుండి రూ.1,26,750 విలువ గల 5.కేజీ 070 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధినం చేసుకోని బైక్ సీజ్ చేసి నిందితులను పట్టుకొని కోర్టు ముందు హాజరు పరిచామని తెలిపారు. నిందితులను పట్టుకున్న నెల్లికుదురుఎస్సై రమేష్‌బాబు, సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించినట్లు తెలిపారు.

వరద బాధితులను ఆదుకోవడమే సీఐటీయూ లక్ష్యం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్
బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలోని వరద బాధితులకు నిత్యవసర వస్తువులను నెలకుదురు మండల సీఐటీయూ కార్యదర్శి ఈసంపల్లి సైదులు ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ శనివారం తెలిపాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రావిరాల గ్రామం అకాల వర్షాలు కురవడంతో వరద ముంపుకు గురైన బాధితులకు తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవర్షానికి తీవ్ర నష్టానికి గురైనరని వారికి తక్షణమే ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి రావిరాల గ్రామ ప్రజలందరిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో నష్టపోయిన ప్రతి వ్యక్తికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం, అధి,కారులు కృషి చేయాలని తెలిపారు. ఈకార్య క్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా నాయకులు నాగన్న, సీఐటీయూ నెల్లికుదురు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, మల్లయ్య తోట శ్రీను, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



స్నేహ, బిందు సంపూర్ణ, సరోజ, సుధాకర్, గ్రామస్తులు, నరసయ్య సైదులు, శ్రీను, కర్ణ, సుభద్ర యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల ఆకస్మిక తనిఖీ
రికార్డుల పరిశీలన, మెనూ ప్రకారం భోజనాలు అందించాలి : డీఈవో

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూ రిబా గాంధీ విద్యాలయంలో జాతీయ హిందీ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన హిందీ భాష అవశ్యకత గురించి పాఠశాల విద్యార్థులు వివిధ చార్ట్స్ రూపంలో తయారుచేసి జిల్లా విద్యాశాఖ అధికారికి వివరించారు. జాతీయ హిందీ భాషా దినోత్సవం గురించి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ వివరించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు వివరాలను, విద్యార్థులకు అందించే భోజనం వివరాలను, వారి యొక్క సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా మెనూ ప్రకారం వారికి అందించాలని ప్రిన్సిపల్ బి.శైలజ ను ఆదేశించారు. అదేవిధంగా టాయిలెట్లను, శానిటేషన్ శుభ్రంగా ఉంచే విధంగా నాణ్యమైన కూరగాయలతో భోజనాలు అందించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. స్టాక్ రిజిష్టర్‌లను, ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిష్టర్‌లను పరిశీలించారు. విద్యార్థుల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకుని పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఏసీజీ మందుల శ్రీరాములు, ప్రిన్సిపల్ శైలజ, ఎమ్మార్సీ, కంప్యూటర్ ఆపరేటర్ వెలుతురు మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఢీ.. విరిగిన విద్యుత్ స్తంభం తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని గోపాలపురం గ్రామంలో బొడ్రాయి సెంటర్‌లో ప్రమాదవశాత్తు లారీ ఢీ కొని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం అయిన సం ఘటన శనివారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామంలో ప్రమాదవశాత్తు లారీ ఢీ కొనగా ట్రాన్స్ ఫార్మర్ ఉన్న విద్యుత్ స్తంభం విరిగి పడి పోయింది. విద్యుత్ స్తంభం విరిగిన పడిన సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. గ్రామస్థులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా విద్యుత్ అధికారులు, సిబ్బంది మర మ్మత్తులు చేపట్టి గ్రామంలో విద్యుత్ సరఫరాను అందించారు.


ప్రభుత్వ ఆస్పత్రికి మందులు అందజేత

నవతెలంగాణ-గార్ల:

స్థానిక సురేఖ షాపు యజమాని కమాల్ కుమార్ అగర్వాల్ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాములు సమక్షంలో శనివారం ఆస్పత్రి వైద్యులకు రూ.6500 రూపాయల విలువ గల మందులను అందించారు. ఈ సందర్భంగా కమాల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి సీజనల్ వ్యాధుల బారిన పడి వైద్యం నిమిత్తం వస్తున్న రోగులకు మందులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మందు లను అందజేసి నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు హన్మంతరావు, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా సాగిన పోలీస్ వర్సెస్ డాక్టర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్..
విజేతగా నిలిచిన పోలీస్‌టీం

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా పోలీస్ టీం వర్సెస్ డాక్టర్స్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగిందని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. శనివారం మహబూ బాబాద్ జిల్లా లోని స్థానిక ఎన్టీఆర్ మైదానంలో పోలీస్ వర్సెస్ డాక్టర్స్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రారంభించారు. టాస్ గెలిచిన పోలీస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 5 వికెట్స్ కోల్పోయి 125 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన డాక్టర్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి 77 పరుగులు చేయడంతో పోలీస్ జట్టు విజయం సాధించింది.

గణేష్ మండపంలో.. మహా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ ప్రాంగణంలో కొలువు దీరిన గణేష్ మండపంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో కొలువు దీరిన గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

7

వరంగల్-ములుగు

ఆదివారం సెప్టెంబర్ 15, 2024 www.navatelangana.com

గణనాథుని సేవలో పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

గణనాథుని నవ రాత్రి ఉత్సవాలు గ్రామ గ్రామాన ప్రజలు అంబారాన్ని అంటేలా సంబరాలను జరుపుకుంటుండగా శనివారం ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మైలారం, కేశవాపురం, ఎర్రకుంట తండా, కిష్టాపురం, వెంకటేశ్వరపల్లి, సన్నూరు, పనికేతండాల్లో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్క గణపతి కమిటీకి ఐదువేల రూపాయలు చందాలుగా ఇచ్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రజా సేవ చేయడానికే ముందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కిరణ్‌కుమార్‌రెడ్డి,



మధుకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంధి దేవేందర్‌రెడ్డి, సురేందర్ నాయక్, సుధాకర్, గబ్బెట బాబు, చిర్ర శ్రీధర్, భిక్షపతి, యూత్ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా ఓనం పండగ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని శ్రీహరి హర క్షేత్రం అయ్యప్పస్వామి ఆల యంలో ఓనం పండుగ, అయ్యప్ప స్వామి పుట్టినరోజు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. అయ్యప్పస్వామికి ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిఎంకే గాంధీ కొబ్బరికాయ కొట్టి ట్రాక్టర్‌పై స్వామిని జాతీయ రహదారిపై ఊరేగింపుగా చక్రస్నానం కొరకు భక్తులు వాగులో స్వామికి జలాభిషేకం చేయించారు. అక్కడి నుండి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అభిషేకం చేసి పడిపూజ కార్యక్రమం డాక్టర్ పిఎంకె గాంధీ ఆధ్వర్యంలో చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జంపాల సత్యనారాయణ, జట్టు శోభన్, నర్ర శివాజీ, కస్తుర్తి రామకృష్ణ, లావుడియా జోగా, జెట్టి రాజు, పెండుర్తి శివాజీ, భూపతి సదానందం, శివ, పప్పీ, మాచినేని రాధాకృష్ణ, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణకు విముక్తి

నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రతీ గ్రామంలో విజయవంతం చేయాలని శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆచంటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లికార్జునరావు మాట్లాడారు. పటేల్ సైన్యం నిజాం నవాబు ఆగడాలను ఎదిరించి తెలంగాణకు స్వాతంత్ర్యం తీసుకువచ్చి వేలాది ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేసిన కమ్యూనిస్టు కార్యకర్తలు 3000 వేలమందిని ఊచకోత కోశారని అన్నారు. ఆపోరాట ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఆ పోరాటానికి ఏమాత్రం సంబంధం లేని నేటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా భావించి ఈ వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నల్లబోయిన రవీందర్, గార రాంబాబు, కొప్పుల శ్రీనివాసరావు, బట్టి సంతోష్ పాల్గొన్నారు.

తాడ్వాయి : నిజాం నుండి తెలంగాణకు విముక్తి కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరై జంపాల రవీందర్ మాట్లాడుతూ నేటి నుండి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలను ప్రతీ గ్రామంలో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బండారి శ్రీనివాస్, నాయకులు ఈసం నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, ఇర్ప నర్సింగరావు, లక్ష్మయ్య, సమ్మయ్య, ప్రసాద్, నర్సింగరావు, సుధీర్, అఖిల్, ప్రకాష్,రవి, నర్సయ్య పాల్గొన్నారు.

17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం అర్థరహితమన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని కేంద్రం, రాష్ట్రంలో కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. విమోచన దినోత్సవం పేరిట బీజేపీ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదని గుర్తు చేశారు. తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య గొడవగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తుందని దుయ్య పట్టారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూని



స్టులేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ విలీన దినోత్సవం నిర్వహించాలని, ట్యాంక్ బండ్‌పై సాయుధ పోరాట యోధుల పోరాట చరిత్రను చేర్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవ నిర్ణయాన్ని విరమించుకొని విలీన దినోత్సంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్‌బాషుమియా, పనాస ప్రసాద్, నాయకులు అక్కపెల్లి రమేష్, కందిక చెన్నాకేశవులు, గన్నారపు రమేష్, గోవర్ధన్ చారి, దామెర క్రిష్ణ, పాలక కవిత, సాంబయ్య, దిడ్డి పార్థసారథి, ఐతా యాకూబ్, నాగరాజు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

ఏనుమాముల సీఐ రాఘవేందర్

నవతెలంగాణ కాశిబుగ్గ

మనం చేసే దానాల్లో అన్నదానం గొప్పదని ఏనుమాముల సీఐ రాఘవేందర్ అన్నారు. శనివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్‌లో స్నేహ సేవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి సిఐ రాఘవేందర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏనుమాముల ఎస్ఐ రాజు, చల్లూరి సుదర్శన్, పాశికంటి రమేష్, కేతిరి రాజశేఖర్, ముడుసు నరసింహ, శేఖర్, కొత్తపల్లి యాదగిరి, అడుప మహేష్, నాయిని కిష్ట, బొల్లె సాంబయ్య, పత్తిపాక కమలాకర్, ఎండి అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి యూత్, చతుర్భుజ యూత్, గజముఖ యూత్, గజానన యూత్, పెద్దమ్మతల్లి యూత్, అల్లూరి యూత్, అభ్యుదయ యూత్‌ల ఆధ్వర్యంలో శనివారం గణపతి నవరాత్రి వేడుకలలో భాగంగా అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రంగు కుమార్,



వీరితో పాటు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు కంబెం ఏకాంతం, రంగు కుమార్ (ఫర్టిలైజర్) నల్లపు సూరయ్య, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వడ్లకొండలో జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

నెక్కొండ : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెక్కొండలోని హనుమాన్ నగర్లో శ్రీకృష్ణ యాదవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నా నవరాత్రి ఉత్సవాల్లో అన్న ప్రసాదం కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీకృష్ణ యాదవ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్న ప్రసాద కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో యాదవ్ కమిటీ నాయకులు బొమ్మరబోయిన రమేష్ యాదవ్, కొమ్ము రమేష్ యాదవ్, దేవనబోయిన వీరభద్రయ్య, రాజేష్, రమేష్, ఎల్.కుమార్, ప్రశాంత్, డి.విజేందర్, వినోద్, ఆర్.అశోక్, ఆర్.లచ్చులు, బి. ఐలయ్య, నరేందర్, రాజు, రవి పాల్గొన్నారు.

మాల ఐక్య వేదిక ములుగు జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో శనివారం మాలల ఐక్య వేదిక ములుగు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా గంపల శివ కుమార్, కో కన్వీనర్‌లుగా గుండాల రఘు(ములుగు), జనగాం రవి (వెంకటాపుర్), కళ్ల రామకృష్ణ (ఏటూరు నాగారం), కొమిరే రమేష్ (ఏటూరు నాగారం), లుకాసు గోవింద ్రావుపేట, బండారి చంద్రయ్య (తాడువాయి), సాధనపల్లి చిట్టి బాబు (వెంకటాపురం), కుందమల్ల నాగరాజు (వాజేడు), కాట మహేష్ గాజేడు,కుక్కల నారాయణ (వెంకటాపూర్),పత్రి కిరణ్ (గోవిందరావుపేట), గోడిశాల శివాజీ, గౌరవ సలహాదారులు నామ కరంచంద్‌గాంధీ, గుల్లగట్టు సంజీవ,పేరుమల్ల వెంకటేశ్వర్లు, యూత్ కమిటీ మాదరి మధు,



మహిళా కమిటీ వేల్పుల సమ్మక్కలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు. జెల్ల ప్రభాకర్, పేరమండ్ల వెంకటేశ్వర్లు, మదరి రాంబాబు, పెంచికల లక్ష్మీనారాయణ, హరినాథ్, సాయి, వెంకటస్వామి, సంపత్, పాకనపల్లి చిట్టిబాబు, గోగులమూడి హరికృష్ణ, గద్దల రవికుమార్, సూడిద, మహేందర్, జూకంటి రాజామౌళి, కుక్కల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌కు తోడ్పడాలి

నవతెలంగాణ-పర్వతగిరి

బీజేపీ సభ్యత్వం నమోదు చేసుకుని వికసిత భారత్‌కు తోడ్పడాలని వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. వర్ధన్న పేట మండల కేంద్రం లోని సత్యం గార్డెన్స్‌లో శనివారం నియోజక వర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సభ్యత్వ జిల్లా ఇన్చార్జి పొనుగోటి పాపారావు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై మాట్లాడారు. భారతదేశాన్ని అభివృద్ధి చేసేందుకు మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్, సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర నాయకులు జలగం రంజిత్‌కుమార్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మాజీ జెడ్పీటీసీ సునీత, కాజీపేట మండల పీఏసీ ఎస్ చైర్మన్ వనం రెడ్డి, సభ్యత్వ నియోజకవర్గ సహ ప్రముఖ్ సతీష్, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ మండల కన్వీనర్‌గా మార్క సతీష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారతీయ జనతా పార్టీ మండల నూతన కన్వీనర్‌గా మార్క సతీష్‌ను నియ మిస్తూ ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం శనివారం నియామక పత్రం అందజేశారు. మండల కన్వీనర్‌గా నియమితులైన మార్క సతీష్ మాట్లా డుతూ నామీద నమ్మకంతో మండల కన్వీనర్ నియమించిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, మండల బిజెపి నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు

నవతెలంగాణ-తాడ్వాయి

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు లందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని బిజెపి ములుగు జిల్లా ఉపా ధ్యక్షులు మల్లెల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ కాలేదని, ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోస గించారని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ అమలు కాని రైతులకు వెంటనే కటాఫ్ డేట్ ప్రక టించాలని డిమాండ్ చేశారు. 2018కి ముందు గిరిజన, గిరిజనేతర రైతులు రెన్యువల్ చేసుకున్న వారికి రుణమాఫీ వర్తించలేదని మండిపడ్డారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
ఆదివారం సెప్టెంబర్ 15, 2024 www.navatelangana.com

జయశంకర్ భూపాలపల్లి

ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ లో జాతీయ హిందీ దివస్ ఉత్సవాలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ హైస్కూల్ లో శనివారం జాతీయ హిందీ దివస్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగ హిందీ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు క్షుణ్ణంగా వివరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వల్ల ప్రపంచంలో ఏ ప్రాంతం లోనైనా వెళ్లి జీవించవచ్చని జాతీయ దినోత్సవం గా కాకుండా అంతర్జాతీయ దినోత్సవం గా జరుపుకోవడం మన భారతీయులందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీ లు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎల్.యాదగిరి కరస్పాండెంట్ శివ శంకర్, డైరెక్టర్ జగన్ రెడ్డి, టీచర్స్ పాల్గొన్నారు.

గుడాల కృష్ణమూర్తి కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల వాస్తవ్యులు సీనియర్ రాజకీయవేత్త మాజీ సర్పంచ్, కాళేశ్వరం ఆలయ కమిటీ మాజీ చైర్మన్, గుడాల కృష్ణమూర్తి ఇటీవలే మరణించగా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి శనివారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మహాదేవపూర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మండల నాయకులు అడప లక్ష్మీనారాయణ, ఐలయ్య యాదవ్, గోగుల రాజేష్, బీజేపీ నాయకులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం



కాటారం మండలంలోని దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ బొమ్మన విజయలక్ష్మి పోషణ మాసం సందర్భంగా తల్లులకు పిల్లల పోషణం, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆయా వస్తాబి, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పట్ట మధు పరామర్శ..

నవతెలంగాణ మల్హర్ రావు/కాటారం



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శనివారం కాటారం మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన బోగిరి ప్రవళిక, పాగే మల్లయ్య అనారోగ్యాలతో బాధపడుతుండగా, కోట రాజయ్య మృతి చెందగా కుటుంబ సభ్యులను, నస్తుర్పల్లి గ్రామానికి చెందిన మెరిజాల వెంటకయ్య మృతి చెందగా, శంకరంపల్లి గ్రామానికి చెందిన కందికొండ వైష్ణవి మృతి చెందగా కుటుంబ సభ్యులను, పోత శ్రావణ్ కంటి ఆపరేషన్ చేయించుకోగా బాధిత కుటుంబాలను పరామర్శించి, అధైర్య పడొద్దు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఆవరణలో- స్వచ్ఛత పక్షోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఈనెల 14 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలను తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1 మైన్స్ ఏరియా, క్యాంపు కార్యాలయంలో నిర్వహించునట్లుగాశనివారం టిఎస్ జెన్కో ఆధ్వర్యంలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ కోల్ మైన్ ఆవరణలో స్వచ్ఛత పక్షోత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగిందని ఏఎమ్మార్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ మేనేజర్ సత్యనారాయణ మూర్తి లు తెలిపారు. శనివారం ఈసందర్భంగా కోల్ కంట్రోలర్ అధికారి సుబ్రహ్మణ్యం, ఏజెంట్ బాలరాజు, జనరల్ మేనేజర్ మోహన్ రావుల సూచనలతో గని అధికారులు జి శ్రీనివాస్, కె.సురేష్ బాబు, విశ్వప్రసాద్, రవికుమార్, సూపర్ వైజర్లు, కార్మికులు అందరు పాల్గొని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు..స్వచ్ఛతకు సంబందించిన వివిధ కార్యక్రమాలను రాబోయే 15 రోజులలో జరుపడానికి ప్రణాళికలు తయారు చేసినట్లుగా తెలిపారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు..

తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ కోల్ మైన్ ఆవరణలో ఈ నెల 7 నుంచి 12 వరకు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లుగా ఏఎమ్మార్ కపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మైన్స్ మేనేజర్ సత్యనారాయణ మూర్తిలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడారు ఈనెల 11న మహా అన్నదాన కార్యక్రమం చేసి దాదాపు 3 వేల మంది సందర్శకులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈనెల 12న భక్తి శ్రద్ధలతో స్వామివారిని నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జి.శ్రీనివాస్, రవికుమార్, విశ్వప్రసాద్‌లు పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో సిద్ధార్థ స్కూల్ అధినేత ఎం.జయ ప్రకాశ్ ఆర్థిక సహకారంతో అరిపిరాల రోడ్డులోని ఒక పేద మహిళ తస్లీమా కూతురు సన పర్వీన్ వివాహానికి రూ.3016 రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం అందించినట్లు తొర్రూరు లయన్సస క్లబ్ అధ్యక్షుడు నవీన్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్, లయన్ వజిన పెల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బాలాజీ నగర్‌లో.. గణనాధునికి దీపాలంకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయి. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారల్ మార్క్స్ కాలనీలోని బాలాజీ నగర్ వీధి లో ఏర్పాటు చేసిన గణనాధునికి శనివారం భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పిండితో చేసిన 108 దీపాలతో శివలింగం, ఓంకారం, స్వస్తిక్ రూపాలలో దీపాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తమ వీధిలో గణపతిని ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం గణనాధుని వద్ద దీపాలంకరణ, మహ అన్న దానం, లక్ష్మీ గణపతి హోమాలు ర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు, బాలాజీ నగర్ గణేష్ కమిటి నాకులు బోడ బాలాజీ, మంచోజు దైవాచారి, కొల్లోజు రంజిత్, దిలీప్ విగ్రహ దాతః మచ్చ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



జన వికాస సంస్థ ఆధ్వర్యంలో.. ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- దంతాలపల్లి



మండలంలోని రామానుజపురం గ్రామంలో శనివారం నిర్వహించిన జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తొర్రూర్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి నాగార్జున్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పాటించాలని వ్యాధులు ప్రభల కుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. జనవికాస నిర్వహించినటువంటి ఉచిత వైద్య శిబిరం ప్రస్తుత పరిస్థితుల్లో ఉపయోగపడుతుందనిన్నారు. జన వికాస చేసే కార్యక్రమాలు చాలా బాగుంటాయని, అనాధ వృద్ధులు, వికాస పిల్లల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి వ్యవస్థాపకులు బాల థెరిసా జింగ్రాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మెడికేర్ హాస్పిటల్ బృందం డాక్టర్ నరేష్, కవిత, సంధ్య ,విలేజ్ లీడర్ మల్లయ్య, మంజుల, జయమ్మ, ఆశావర్కర్ కవిత, సెంటర్ మేనేజర్ కందునూరు సుకన్య, మార్గం శోభ రాణి, గ్రామ లీడర్లు ప్రజలు పాల్గొన్నారు.

పద్మశాలి కుల బంధువులను ఆదుకోవడమే లక్ష్యం



నిత్యవసర వస్తువులు, బెడ్ షీట్ల పంపిణీ

పద్మశాలి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాధితుల పద్మశాలి కుల బాంధవులను ఆదుకోవడమే తమ లక్ష్యమని పద్మశాలి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి పెండెం రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షుడు దొంతు పురుషోత్తంలు అన్నారు మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాధిత పద్మశాలి కుల బాంధవులకు సహాయ నిత్యవసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జికులస్తులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా గౌరవాధ్యక్షులు కొండ బత్తుల యాదగిరి, జిల్లా అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షులు దొంతు పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి శంకర్, నూతన సంఘం గౌరవ అధ్యక్షులు దొంతు నరేష్, జిల్లా యువజన సంఘం నాయకులు వేముల సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం ఈశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శంకర్, తొర్రూరు మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు రేగొండ వెంకటేశ్వర్లు, తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, శ్రీరామ్ సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా.. అన్నదానం మిన్నా..

నవతెలంగాణ-చిన్నగూడూరు



చిన్నగూడూరు మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లో వినాయక మండపం వద్ద శనివారం శ్రీ గణేష్ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ లు హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని యాకన్న ముదిరాజ్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అందరూ భక్తిశ్రద్ధలతో గణనాధుని ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్ ఝాన్సీ, సీనియర్ నాయకులు దశరథం, సీనియర్ జర్నలిస్ట్ గాడి పెల్లి శ్రీశైలం, దొంగరి నరసయ్య, వీరభద్రం, నాయకులు బిక్కు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట రాములు, పసునాది వెంకన్న, వీరన్న, రాంబాబు, యాకన్న, రహీం, రమేష్, వెంకన్న, సైదులు, కళ్యాణ్, దుర్గా, ఉదయ్ భక్తులు పాల్గొన్నారు.

నాయకుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-బయ్యారం:

కరకగూడెం బూటకపు ఎన్‌కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం(సీఎల్‌సీ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు, సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితర 11 మంది హక్కుల సంఘం నాయకుల్ని మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటూ పౌరహక్కుల రక్షణను ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కుతుందన్నారు. మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. ప్రభుత్వం మారినా పాలన తీరు మారటం లేదనటానికి బూటకపు ఎన్ కౌంటర్లు, అక్రమ నిర్బంధాలే నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రజాస్వామిక పాలన అనే ఏడవ గ్యారంటీని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, పార్టీ గ్రామ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య, కోసూరి యుగందర్, ఎనుగుల మురళీ, నిడికొండ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎల్‌సీ నాయకుల అరెస్ట్ సరికాదు

నవతెలంగాణ-తొర్రూరు

కరకాగూడెం మండలం రఘునాథ పాలెం వద్ద జరిగిన ఎన్‌టర్ పై విచారణకు వెళుతున్న పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కె.రవి, కుమారస్వామి, శిరీష తదితరులను 12 మంది బృందాన్ని మణుగూరులో అరెస్ట్ చేయడాన్ని సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) తొర్రూర్ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తు న్నదిని డివిజన్ కార్యదర్శి, ముంజంపల్లి వీరన్న తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో అక్రమ కేసులు నిర్బంధాలు, అక్రమ జైళ్లు ప్రజా ఉద్యమాలను ఆపలేవని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ గుర్తు చేస్తుందని, అక్రమంగా అరెస్టు చేసిన హక్కుల సంఘం నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలని, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ కమిటీ డిమాండ్ చేస్తుందని వీరన్న తెలిపారు.

ప్రొఫెసర్ జి. లక్ష్మణ్, నారాయణ రావులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని కామ్రేడ్ పాలడుగు కృష్ణ ప్రాంగణంలో న్యూడెమోక్రసీ పార్టీ సమావేశంని ర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరకగూడెం బూటకపు ఎన్‌కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం(సీఎల్‌సీ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారా యణ రావు, సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితర 11 మంది హక్కుల సంఘం నాయకుల్ని మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. నిజనిర్ధారణకు వెళ్లుతున్న వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకు రాకుండా తొక్కిపెట్టడమే అవుతుందని, నిజమైన ఎన్‌కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బీందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి:లింగన్న

నవతెలంగాణ- దంతాలపల్లి

పౌర హక్కుల సంఘం (సిఎల్‌సి) ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి నారాయణరావు, తదితరులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి లింగన్న పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 5వతేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌పై నిజ నిర్ధారణ బృందం బయలుదేరి స్థలానికి వెళ్తుండగా మణుగూరు పోలీసులు అడ్డగించి ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, నారాయణరావు మరో ఎనిమిది మందిని పోలీసుల అరెస్టు చేయడాన్ని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

నవతెలంగాణ-ఇనుగుర్తి



సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతి దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని జిల్లా నాయకులు కావటి నరసయ్య, సీపీఐ(ఎం) ఇనుగుర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న, సీఐటీయూ మండల కార్యదర్శి కాంచనబోయిన వెంకన్నలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ (ఎం) జెండా ఆవరణలో సీతారాం ఏచూరి మృతి పట్ల సీపీఐ(ఎం) ఇనుగుర్తిగ్రామ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గంజి సంజీవరెడ్డి, తోట యాకమ్మ ఎస్‌కే., ఆవుల ఉప్పలయ్య సుంకరి జన్నయ్య మల్లెపాక యాకయ్య, గంజి కృష్ణారెడ్డి, బూర రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు



ఖమ్మంలోని బొక్కల గడ్డ ప్రాంతంలోని వరద బాధితులకు నెల్లికుదురు మండలంలోని బంజర గ్రామానికి చెందిన మహాత్మ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు ఆ యూత్ సభ్యులు అనిల్ గాయం అర్జున్ రెడ్డి తెలిపారు. శనివారం మహాత్మా ఫ్రెండ్స్ యూత్ స్నేహితులకు సంబంధించిన ఖమ్మంలోని 50 కుటుంబాలకు బియ్యం, ఉప్పులు, పప్పులు, నూనె పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు బోడ కొమరేష్, బోడ కృష్ణ బండ్ల జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

ఏచూరి చిత్ర పటానికి నివాళులర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడు

నవతెలంగాణ-గార్ల:



అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సీపీఐ సినియర్ నాయకులు, స్వాతంత్ర్య పోరాట యోధుడు తోడేటి కొమురయ్య అన్నారు. అనారోగ్యంతో మరణించిన సీతారాం ఏచూరి చిత్ర పటానికి వృద్ధాప్యంతో కదల లేని స్థితిలో ఉన్న కొమురయ్య శనివారం తన స్వగృహంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల జగన్నాథం సతీమణి కామ్రేడ్ పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ని యోజకవర్గ ఇన్‌ఛార్జ్‌హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గుర్తురు గ్రామంలో వారి కుటుంబాన్ని నియోజకవర్గ సమన్వయకర్త జిల్లా నాయకులు హనుమాన్ల తిరుపతిరెడ్డి పరామర్శించారు వారి కుటుంబాన్ని జగన్నాథం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం కుమారులు పెరుమాండ్ల మధుబాబు, తిలక్ బాబు, లెనిన్‌బాబు, మాజీ పిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్నకు పరామర్శ..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న తండ్రి యమగాని జానయ్య హఠాన్మరణం చెందిన విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. జానయ్య మృతి పట్ల చింతిస్తూ ఆ దేవుని సన్నిధిలో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నాసహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, మోడం రాజు, గాజుల రవి, పుట్ట ప్రభాకర్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు .

స్నేహితునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం ధన్నసరి గ్రామానికి చెందిన గోపాల వెంకట్ రెడ్డి వైద్యం కోసం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ 1994-95 క్లాస్‌మేట్‌సవెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. గోపాల వెంకటరెడ్డి తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం స్నేహితులు మూడు రోజుల్లో విరాళాలను సేకరించి, ఈ సహాయాన్ని అందించినట్లు 1994-95 క్లాస్మేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మదూరి దినేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1994-95 క్లాస్‌మేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్, బాణాల రఘు, ముంజ భిక్షపతి, కొండబోయిన శ్రీను, తాళ్ళపల్లి విద్యాసాగర్, తోడేటి మల్లేష్ యాదవ్, మంకు యాకూబ్ రెడ్డి, రేసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పదవీ విరమణ కోసం ఏర్పాట్లు

స్కూల్ అసిస్టెంట్ వెంకటప్పయ్య సతీమణి హఠాన్మరం

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆఉపాధ్యాయుడు ఈ నెలలో పదవీ విరమణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆహ్వానం పంపాడు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సైతం వస్తానన్నారు. పదవి విరమణ సభ ఏర్పాటు చేసు కున్నారు. కాని కాలం వేసిన శిక్ష అతని సతీమణి హఠాత్మరణం.. పూర్తి వివరాల్లోకి వెళితే ఆ కన్నీటి సంఘటన ఇలా ఉంది. డోర్నకల్ పెరమండ్ల సంకీసా గ్రామానికి చెందిన తుమ్మ వెంకటప్పయ్య స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది కురవి మండలం బలపాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 29న పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని వారి సతీమణి అతడు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కాని విధి వక్రీకరించింది. వారి సంతోషం చూడ లేక ఆ కుటుంబంలో విషాదం నింపింది. ఉపాధ్యాయుడు వెంకటప్పయ్య సతీమణి వెంకటరమ గత వారం హఠాత్తుగా గుండెపోటుతో మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. తాము ఒకటి తెలిస్తే దైవం ఒకటి తలచినట్లు గత వారం ఆమె మరణించడం ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోయారు. టీఎస్ యూటీఎఫ్‌సభ్యులుగా ఉంటూ సేవలందించిన సీనియర్ నాయకులు తుమ్మ వెంకటప్పయ్య కుటుంబాన్ని శనివారం డోర్నకల్ మండలం తిరుమల సంఖ్య గ్రామంలో యూటిఎఫ్ డోర్నకల్ మండల శాఖ తరపున పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నామ వెంకటేశ్వర్లు , వివేక్ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సీనియర్ నాయకులు సోమనబోయిన శ్రీను, సాహెబ్ అలీ, కాసు మారెడ్డి, అమీన్ నిజామియా, లక్ష్మీ ప్రసాద్ రాములు, సత్యనారాయణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల విద్యకు పునాది.. అంగన్‌వాడీ కేంద్రం

ఘనంగా పోషణ మాసం..

నవతెలంగాణ-మరిపెడ



చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యకు పునాదులుగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. శనివారం మరిపెడ మండలం తాళ్ల ఉకల్ సెక్టార్ పరిధిలో వెంకంపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన కవిత మాట్లాడుతూ గర్భిణీలు చిన్నపిల్లలు పోష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని లేకుంటే రక్తహీనత జబ్బులు వస్తాయని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పప్పు, ఆకుకూరలు, కోడిగుడ్లు, పిండి, పాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి గర్భిణీ అంగన్‌వాడీకేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తప్పెట్ల స్వర్ణ, రోజా, విజయలక్ష్మి, రేణుక, సవిత, గర్భిణీ స్త్రీలు, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కొత్తగూడ



మండలం లోని పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన బైరబోయిన రాజయ్య కు సీఎం సహాయ నిధి ద్వారా రూ.21000 రూపాయలు మంత్రి ధనుసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వజ్జా సారయ్య గారు మైనారిటీ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ పాల్గొన్నార పోగుళ్లపల్లి గ్రామ అధ్యక్షులు దేగల భద్రయ్య, కార్యదర్శి చొప్పరి కుమారస్వామి, సోలం వెంకన్న అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దల పండుగను 18న నిర్వహించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఉమ్మడి కొత్తగూడ మండలంలో ప్రతి సంవత్సరం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా పెద్దల పండుగ నిర్వహించడం జరుగుతుంది. .ఈ సంవత్సరం కూడా ఉత్తర కార్తిలోని మొదటి పాదంలో వచ్చే మొదటి బుధవారం సెప్టెంబర్ 18నఅన్ని గూడాల్లో ఒకే రోజు నిర్వహించాలని దొర పటేళ్ల సంఘం పెద్దలు కొత్తగూడ లోని కొమురం భీం విగ్రహం ప్రాంగణంలో నిర్ణయించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడ అధ్యక్షులు బీరబోయిన సమ్మయ్య. .ప్రధాన కార్యదర్శి ఎట్టి సర్వయ్య, కోశాధికారి కల్తీ వెంకటేశ్వర్లు, మల్లెల రాంబాబు, ఈశం నరేష్‌లు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి,అధ్యాపకులు హిందీ అధ్యాపకురాలు స్నేహను శాలు వాతో సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఓ కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ - మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో పీఆర్‌టీయూ మరిపెడ మండల శాఖ 2024-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంఘ అధ్యక్షులు సంక బద్రినారాయణలు తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్, ఎన్నుకున్నారు. అంతేగాక ఈసంఘానికి గౌరవ అధ్యక్షులుగా గుగులోత్ అర్జున్ అసోసియేట్ అధ్యక్షులుగా జి.వెంకన్న, వి.వెంకటయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎస్.రజిత, ఉపాధ్యక్షులుగా .వెంకన్న, జి.లెనిన్, మహిళా కార్యదర్శిగా జహేదాబేగం, కార్యదర్శులుగా యాదగిరి, ఎం.భరత్ డి.విజయ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, ఎన్నికల అధికారులుగా కె.వెంకట్‌రెడ్డి, కె.సంజీవ సంఘ బాధ్యులు డి.లింగయ్య, బి.రాంమోహన్, జి.కరుణాకర్ వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన స్థలాలను పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-గూడూరు

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని నిమజ్జన కార్యక్రమాల స్థలాలను మహబూబాబాద్ డీఎస్పీ తిరుమల్ రావు శనివారం పరిశీలించారు. మండల కేంద్రంలోని పాకాల వాగు సమీపంలో వినాయక నిమజ్జనాలు చేసే స్థలాలను పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని, వినాయక నిర్వహణ కమిటీలకు సూచించారు. డీఎస్పీ వెంట సీఐ బాబురావు. ఎస్సై గిరిధర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజినెస్

చట్టాల ఉల్లంఘనలో ఇ-కామర్స్ సంస్థలు

= మొబైల్ కంపెనీలతో కుమ్మక్కు పోటీతత్వానికి దెబ్బ
= అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లపై సిసిఐ ఆగ్రహం
= వినియోగదారులపై భారం


న్యూఢిల్లీ : ఆన్‌లైన్ విక్రయ సంస్థలు పోటీ వాతావరణాన్ని దెబ్బ తీస్తూ వినియోగదారులపై భారం మోపుతున్నాయి. సామ్‌సంగ్, షావోమి తదితర స్మార్ట్‌ఫోన్ కంపెనీలతో అమెజాన్, వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్‌లు కుమ్మక్కయ్యాయి. భారత చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రత్యేకంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నాయని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఆ వివరాలు.. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిర్వహించిన యాంటీట్రస్ట్ పరిశోధనలలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ స్థానిక పోటీ చట్టాలను ఉల్లంఘించాయి. ఎంపిక చేసిన విక్రేతలకు ప్రాధాన్యత ఇవ్వడం, కొన్ని ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం, ఉత్పత్తులను బాగా తగ్గించడం ద్వారా డిమాండ్ పెంచడం ద్వారా ఇతర కంపెనీలను దెబ్బతీస్తున్నాయి. సామ్ సంగ్, షావోమి, మోటోరోలా, రియల్‌మీ, వన్‌ప్లస్‌కు చెందిన భారతీయ యూనిట్ మొబైల్ తయారీ కంపెనీలు ప్రత్యేకంగా ఫోన్‌ల ఆవిష్కరణలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు భాగస్వామ్యం అవుతున్నాయి. ఈ క్రమంలో భారత పోటీ చట్టాలు ఉల్లంఘిస్తూ మొబైల్ కంపెనీలతో కుమ్మక్కు అవుతున్నాయి. ఈ విషయమై అమెజాన్‌పై సిసిఐ 1,027 పేజీల రిపోర్ట్‌ను రూపొందించింది. ఫ్లిప్‌కార్ట్‌పై 1,699 పేజీల నివేదికను తయారు చేసింది. అదే విధంగా మోటోరోలా, వివో, లెనోవో, రియల్‌మీ కంపెనీలు కూడా ఇదే తరహా ఉల్లంఘనలకు పాల్పడుతున్నా యని సిసిఐ తన రిపోర్ట్‌లో పేర్కొంది. 'వ్యాపారంలో ప్రత్యేక విక్రయాలు అనేది అసహ్యకరమైనది. పోటీతత్వానికి వ్యతిరేకం. ఇది వినియోగదారుల ఆసక్తులను దెబ్బతీస్తుంది." అని అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ రిపోర్ట్‌ల్లో సిసిఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ జివి శివ ప్రసాద్ ప్రస్తావించారు. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు పోటీ వ్యతిరేక పద్ధతులకు పాల్పడుతున్నాయని ఆగస్ట్ 9న తొలిసారి రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. ఈ రిపోర్ట్‌పై షావోమి, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సిసిఐ స్పందించాల్సి ఉంది. భారతీయ పరిశోధనా సంస్థ డాటమ్ ఇంటెలిజెన్స్ అంచనా ప్రకారం గత ఏడాది ఫోన్ అమ్మకాలలో 50 శాతం ఆన్‌లైన్‌లో జరిగాయి. ఇది 2013లో 14.5 శాతంగా ఉంది. 2023లో ఆన్‌లైన్ ఫోన్ అమ్మకాల్లో ఫ్లిప్‌కార్ట్ 55 శాతం, అమెజాన్ 35 శాతం వాటాను కలిగి ఉంది.

8 భారతీయ భాషలలో ఫీచర్ అప్‌డేట్‌లను విడుదల చేసిన అడోబ్ ఎక్స్‌ప్రెస్

నవతెలంగాణ - హైదరాబాద్

అడోబ్ తన ఆల్ ఇన్ వన్ కంటెంట్ క్రియేషన్ యాప్ అడోబ్ ఎక్స్‌ప్రెస్ కు ఉత్తేజకరమైన భారతీయ భాషకు సంబంధించిన అప్‌డేట్లను ప్రకటించింది. దీనితో దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది వినియోగదారుల ఆలోచనలు, అభిరుచులు మరియు వ్యాపారాలకు అనుగుణంగా తమకు కావలసిన ప్రత్యేక డిజైన్‌లు చేసుకునేందుకు ఇది ప్రోత్సహిస్తుంది. డెస్క్‌టాప్ వెబ్ మరియు మొబైల్‌లో అడోబ్ ఎక్స్‌ప్రెస్ కోసం అందుబాటులోకి ఉన్న ఇంటర్‌ఫేస్ ఇప్పుడు హిందీ, తమిళం మరియు బెంగాలీ భాషలలో అందుబాటులో ఉండగా, వినియోగదారులు తమ మాతృ భాషలో ఫీచర్లను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటింద. స్థానిక కంటెంట్‌ను సృష్టించడాన్ని ప్రారంభించే లక్ష్యంతో, డెస్క్‌టాప్ వెబ్ కోసం అడోబ్ ఎక్స్‌ప్రెస్‌లోని అనువాద ఫీచర్ ఇప్పుడు ఎనిమిది భారతీయ భాషలు- హిందీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, పంజాబీ, తమిళం మరియు తెలుగుకు మద్దతు ఇస్తోంది.

అమెజాన్‌లో ఇంజనీర్‌గా అశుతోష్ ఉత్పల్ యొక్క ప్రభావవంతమైన ప్రయాణం



నవతెలంగాణ - హైదరాబాద్

భవిష్యత్ కు రూపకర్తలు, ఇంజనీర్లు. వాస్తవిక ఆలోచనలను అనుసంధానించే సాంకేతిక వంతెనలను నిర్మిస్తారు. అమెజాన్ వద్ద, వేలాది మంది ఇంజనీర్లు సంక్లిష్టతకు స్పష్టత తీసుకురావడానికి పని చేస్తారు, కొన్ని సంక్లిష్టమైన వ్యాపార సవాళ్లను పరిష్కరించడానికి స్మార్ట్ మార్గాలను ప్రదర్శిస్తారు. ఈ ఇంజనీర్లు అమెజాన్, దాని సాంకేతికత మరియు దాని ఉత్పత్తుల ద్వారా నిర్వహించబడే శ్రేష్ఠతకు ప్రమాణాన్ని సెట్ చేస్తారు. అమెజాన్‌లో సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్ అశుతోష్ ఉత్పల్ కోసం, ఇంజనీరింగ్ అంటే, సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాదు- ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రజలను సాంకేతికత పరంగా శక్తివంతం చేసే ప్రపంచాన్ని రూపొందించడం. అతను ఆవిష్కరణ, ప్రభావం యొక్క సమ్మేళనం వద్ద నిలబడి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే పరిష్కారాలను రూపొందించాడు. జార?ండ్‌లోని ఒక చిన్న పట్టణం నుండి గ్లోబల్ ప్రాజెక్ట్‌లలో భాగమయ్యే వరకు అతని ప్రయాణం - అభిరుచి, పట్టుదల మరియు సాంకేతికత పట్ల లోతైన ప్రేమ వంటివి విజయానికి మార్గం ఎలా సుగమం చేస్తాయో చెప్పడానికి ఉదాహరణగా ఉపయోగపడుతుంది.

హైదరాబాద్ హెల్త్ రన్ నిర్వహిస్తున్న సిడ్స్ ఫార్మ్

నవతెలంగాణ - హైదరాబాద్



హైదరాబాద్ హెల్త్ రన్ మొదటి ఎడిషన్‌లో చేరాలని సిడ్స్ ఫార్మ్ నగరవాసులను ఆహ్వానిస్తోంది, ఈ కార్యక్రమం కుటుంబాలు, రన్నర్‌లను సమానంగా ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించే లక్ష్యంతో ఉంది. గచ్చిబౌలి ప్రాక్టీస్ స్టేడియంలో మీ ఫిట్‌నెస్ లక్ష్యాలను చేరుకోవడానికి మీ స్వంత వేగంతో పరుగెత్తండి, జాగ్ చేయండి లేదా నడవండి. పరుగు తర్వాత మీ కుటుంబంతో మా పెట్టింగ్ జూ, ఫార్మర్స్ మార్కెట్, ట్రాక్టర్ రైడ్, లైవ్ మ్యూజిక్, సిడ్స్ ఫార్మ్ అల్పాహారం మరియు మరిన్నింటిలో నాణ్యమైన సమయాన్ని గడపండి.

నమోదు లింక్: https://ifinish.co.in/running/hhr

తేదీ: సెప్టెంబర్ 22, 2024, ఆదివారం.

సమయం: ఉదయం 6:00 గంటలు.

ఫ్లిప్కార్ట్ 'బిగ్ సేల్ ఆఫ్ స్మాల్ థింగ్స్' సేల్ ఈవెంట్

నవతెలంగాణ - హైదరాబాద్



భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్, ఫ్లిప్కార్ట్ యొక్క భారతదేశ వ్యాప్త కార్యక్రమాలలో భాగంగా భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో సెల్లర్ సదస్సు లను విజయవంతంగా నిర్వహించింది. దాదాపు 1.4 మిలియన్లకు పైగా వ్యవస్థాపకులు మరియు విక్రేతలు వృద్ధి చెందడానికి వారి వ్యాపార అవకాశాలను పెంచింది. ఆన్-గ్రౌండ్ సెల్లర్ కాంక్లేవ్లలో భాగంగా హైదరాబాద్, జైపూర్, సూరత్, ఢిల్లీ, ఆగ్రా, ముంబై, బెంగుళూరు, లూధియానా, తిరుపూర్ నుండి 4,500 మంది విక్రేతలు పాల్గొన్నారు, స్థిరమైన మద్దతు మరియు తమ సాధికారత కోసం ఫ్లిప్కార్ట్ చేస్తున్న ప్రయత్నాలపై వారి నమ్మకాన్ని ఇది వెల్లడిస్తుంది. సెప్టెంబర్ 15, 2024న ప్రారంభం కానున్న 'బిగ్ సేల్ ఆఫ్ స్మాల్ థింగ్స్' సేల్ ఈవెంట్ ఫ్లిప్కార్ట్ పండుగ కాలాన్ని ప్రారంభించింది. ఈ ఉత్పత్తులలో ఫ్యాషన్, అందం, గృహాలంకరణ, చిన్న ఎలక్ట్రానిక్స్ ఉంటాయి.

డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్స్‌కు ప్రచారకర్తగా బాద్షా


నవతెలంగాణ - హైదరాబాద్

గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ డైసన్, నేడు భారతదేశంలో తన డైసన్ ఆన్‌ట్రాక్ ™ హెడ్‌ఫోన్స్‌కు ప్రచారకర్తగా ప్రఖ్యాత కళాకారుడు, మ్యూజిక్ ఐకాన్ బాద్షాను ప్రకటించింది. డైసన్ మొట్టమొదటి హై-ఫిడిలిటీ, ఆడియో-ఓన్లీ హెడ్‌ఫోన్‌లు: డైసన్ ఆన్‌ట్రాక్ ™ హెడ్‌ఫోన్‌లు 23 సెప్టెంబరు 2024న అందరూ అత్యంత ఆసక్తిగా వేచి చేస్తున్న విడుదలతో పాటు ఈ సహకారం ప్రారంభం కానుంది. భారత్‌లో విడుదలకు ముందు, నేటి నుంచి (అంటే 12 సెప్టెంబర్ 2024), డైసన్ ఆన్‌ట్రాక్ ™ హెడ్‌ఫోన్‌లు ఎంపిక చేసిన డైసన్ డెమో స్టోర్‌లలో వాటి పనితీరును తెలుసుకునేందుకు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు ఇప్పుడు Dyson.in ద్వారా ఉత్పత్తి కోసం ముందస్తుగా నమోదు చేసుకోవచ్చు.

పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడండి

కేంద్ర హోం మంత్రి అమిత్ షా విజ్ఞప్తి

= నా ఫైళ్ళన్నీ హిందీలోనే
= భారతీయ భాషలతో హిందీకి విడదీయలేని సంబంధముందని వ్యాఖ్య



న్యూఢిల్లీ : పిల్లలతో వారి మాతృభాషలోనే మాట్లాడాల్సిందిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా తల్లిదండ్రులను, సంరక్షకులను కోరారు. 'ఇతర భాషల ద్వారా పురోగమనం' అనే వెల్లువలో పడి కొట్టుకుపోవడద్దని సూచించారు. భారతీయ భాషలదే భవిష్యత్ అంతా అని ఆయన నొక్కి చెప్పారు. ఇక వలసవాద సంకెళ్ళతో దేశాన్ని బంధించలేమన్నారు. హోం శాఖకు సంబంధించిన ఫైళ్ళన్నీ హిందీలోనే వుండేలా తాను చూస్తానని చెప్పారు. "నాలాంటి వారికి కూడా ఇలా అన్ని ఫైళ్ళు హిందీలోనే రావడానికి మూడేళ్ళు పట్టింది. నా శాఖలైన హోం, సహకార శాఖలకు సంబంధించి ఏ ఫైలు కూడా ఇంగ్లీషులో వుండదు. అన్నీ హిందీలోనే."అని షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇదే విషయం చెప్పాలనుకుంటున్నానని అన్నారు. హిందీని అధికార భాషగా ప్రకటించి 75ఏళ్లయిన సందర్భంగా అఖిల భారతీయ రాజ్‌భాషా సమ్మేళన్‌లో ఆయన మాట్లాడారు. ఇతర భారతీయ భాషలతో హిందీకి పోటీనే లేదన్నారు. భారతీయ భాషల సెక్షన్ (బిబిఎ)ను షా ప్రారంభించారు. హిందీలో వ్యాసం లేదా ప్రసంగం లేదా లేఖ వస్తే వెంటనే బిబిఎ దాన్ని దేశ భాషల్లోకి అనువదిస్తుందని చెప్పారు. అలాగే ఇతర భాషల్లో వచ్చిన వాటిని హిందీలోకి కూడా అనువదించాలన్నారు. యుపి, ఎంపి, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లు మొత్తంగా వైద్యవిద్య సిలబస్‌ను హిందీలో అందుబాటులోకి వచ్చేలా చేశాయన్నారు. ఇక రాబోయే రోజుల్లో పరిశోధనా భాష కూడా కచ్చితంగా హిందీలో వుంటుందన్నారు. దేశవ్యాప్తంగా కవుల, రచయితలు, పండితులు, మేధావులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతి భారతీయ భాషతో హిందీకి విడదీయలేని సంబంధం వుందన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో
అంతరిక్షం నుంచే సునీతా విలియమ్స్ ఓటు

రోదసీలో మరింత కాలం వుండడం ఆనందంగా వుందని వ్యాఖ్య



వాషింగ్టన్ : నవంబరులో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలకు అంతరిక్షం నుండే ఓటు వేయాలని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భావిస్తున్నారు. ప్రస్తుతం వారు అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లో చిక్కుకుపోయారు. ఫిబ్రవరి వరకు ఇక్కడే వుండే అవకాశం వుంది.

" ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరులుగా చాలా ముఖ్యమైన విధి. ఈసారి రోదసీ నుండే ఓటు వేయడం కోసం ఎదురుచూస్తున్నా" అని సునీతా విలియమ్స్ వ్యాఖ్యానించారు. అంతరిక్ష రోదసీ కేంద్రం (ఐఎస్ఎస్) నుండి సునీతా (58), విల్మోర్ (61)లు శుక్రవారం పత్రికా సమావేశంలో విలేకర్లతో మాట్లాడారు. వారిద్దరు లేకుండా స్టార్‌లైనర్ భూమికి తిరిగి వచ్చిన వారం రోజుల తర్వాత వీరు ఈ సమావేశంలో మాట్లాడారు. కాగా తాను బ్యాలట్ ఓటు వినియోగించుకోవడం కోసం అధికారుల అనుమతిని కోరానని విల్మోర్ చెప్పారు.

జూన్ నుండి వీరిద్దరికి రోదసీనే నివాసంగా మారిపోయింది. 8 రోజుల పర్యటన కోసం బోయింగ్ స్టార్‌లైనర్‌లో వచ్చిన వీరు, అంతరిక్ష నౌకలో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తడంతో తిరిగి భూమికి వెళ్ళలేకపోయారు. పలు సమస్యలను ఎదుర్కొంటున్న స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకకు మరమ్మత్తులు చేశామని, ప్రస్తుతం అది ప్రయాణానికి సురక్షితంగానే వుందని బోయింగ్ చెప్పినా నాసా అందుకు అంగీకరించలేదు. వారిని ఫిబ్రవరి వరకు అంతరిక్ష కేంద్రంలోనే వుండాల్సిందిగా కోరింది.

"కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇక్కడ రోదసీలో, అంతరిక్ష నౌకలో వుండడం తనకు చాలా ఆనందాన్నిస్తుందని సునీతా వ్యాఖ్యానించారు. మీరు లేకుండా స్టార్‌లైనర్ భూమికి తిరిగి వెళ్లిపోవడం కష్టంగా అనిపించిందా అని విలేకర్లు ప్రశ్నించగా, అది కష్టమైన నిర్ణయమే అయినా ఇక్కడ కొనసాగడం సంతోషంగా వుందన్నారు. తాను, విల్మోర్ నేవీలో పని చేశామని, అందువల్ల పరిస్థితులు ఒక్కసారిగా మారినపుడు తాము ఆశ్చర్యపోలేదన్నారు. ఇది రిస్క్‌తో కూడినదే అయినా సాఫీగా జరిగిపోతుందన్నారు. ఐఎస్ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాములతో కలిసి వీరిద్దరు వుంటున్నారు.

గ్రేటర్‌లో కొత్త పన్నుల విధానం

అన్ని పన్నులు ఇక ఆన్‌లైన్‌లోనే

= యూపీఐ ద్వారా చెల్లించేలా కసరత్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గ్రేటర్‌లో కొత్త పన్నుల విధానం అమల్లోకి రానుందని సమాచారం. ఇప్పుడున్న పన్నుల విధానాన్ని సరళీకృతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఇందుకు సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు. నగరంలో ప్రస్తుతం ఆస్తి పన్నులను జీహెచ్ఎంసీ, నల్లా బిల్లులను హైదరాబాద్ జల మండలి వసూలు చేస్తున్నాయి. జీహెచ్ఎంసీ పరిధి లోని నివాసాలకు నెలకు 20 వేల లీటర్ల వరకు తాగు నీటిని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. అంతకు మించి నీటిని వాడుతున్న అపార్ట్‌మెంట్ల నుంచి మాత్రమే నల్లా బిల్లులను వసూలు చేస్తున్నారు. ఆస్తి పన్ను ఆరు నెలల కోసారీ, నల్లా బిల్లులను నెలకోసారి జారీ చేస్తున్నారు. ఇం టింటికీ తిరిగి చెత్త సేకరించేం దుకు కొన్ని ప్రాంతాల్లో నామ మాత్రంగా రూ.50 వసూలు చేస్తున్నారు. ఈ బిల్లుల చెల్లింపు వినియోగదారులకు మరింత వెసులు బాటు ఉండేలా కొత్త విధానం తేనున్నారు. డిస్కంలు ప్రతి నెలా కరెంట్ బిల్లు పద్ధతి ప్రకారం జారీ చేస్తాయి. యూపీఐ ద్వారా ఆన్‌లైన్‌లోనే ప్రతి నెలా చెల్లించే సదుపాయం అందుబాటులో ఉంది. దీంతో విని యోగదారులు క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తు న్నారు. ఇదే తరహాలో ఆస్తి పన్ను, నల్లా బిల్లుతో పాటు చెత్త సేకరణ బిల్లు కూడా నెల వారీగా జారీ చేసేలా కొత్త విధానంపై కసరత్తు చేస్తున్నారు. ఒకే సారి ప్రజలపై ఎక్కువ ఆర్థిక భారం పడకుండా ఉంటుందని భావిస్తున్నారు. అన్ని ఈ పేమెంట్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా నెల నెలా ఈ బిల్లులు చెల్లించేలా సిటిజన్ ఫ్రెండ్లీ ఈజీ పేమెంట్ విధానం ఉండాలనే సీఎం సూచన మేరకు అధికారులు ప్రణాళిక రూపొం దిస్తున్నారు. విద్యుత్ బిల్లు చెల్లించకుంటే గడువు దాటిన తర్వాత అపరాధ రుసుముతో పాటు కనెక్షన్ కట్ చేసే విధానం ప్రస్తుతం అమల్లో ఉంది. కొత్తగా జీహెచ్ఎంసీ, జల మండలి అనుసరించే విధానంలోనూ ఆస్తి పన్ను, నల్లా బిల్లులకు నిర్ణీత గడువు ఉండాలనీ, గడువు దాటితే ఒకదానికొకటి లింకు ఉండేలా చర్యలపై కసరత్తు చేయనున్నారు. క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించే వారికి ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాంటి వారికీ ఆర్థిక సంవత్సరం చివరి నెల బిల్లులో రాయితీలు ఇవ్వడంతో పాటు కాలనీల వారీగా కొందరికి బహుమతులు ఇవ్వాలని సర్కార్ భావిస్తోంది. ఎల్ఆర్ఎస్‌పై వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ ఖాతాలో కాకుండా నేరుగా కార్పొరేషన్ల ఖాతాలో జమయ్యేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.

కొత్త తరం నాయకత్వాన్ని అందిస్తా

= కమలా హారిస్ వెల్లడి

వాషింగ్టన్ : అధ్యక్షుడు బైడెన్ కన్నా తాను భిన్నమని, తాను కొత్త తరం నాయకత్వాన్ని అందిస్తానని డెమోక్రాట్ అభ్యర్థి కమలా హారిస్ చెప్పారు. డెమోక్రాట్ అభ్యర్థిగా నామినేట్ అయిన తర్వాత శుక్రవారం తన మొదటి టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలపై మాట్లాడారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వ్యక్తం చేస్తున్న విద్వేషం, విచ్ఛిన్నవాదాలను ఆమె తీవ్రంగా విమర్శించారు. ఆయన నాయకత్వం తీరు పట్ల ప్రజలు విసుగు చెందారని తాను భావిస్తున్నానన్నారు. తుపాకుల వంటి మారణాయుధాలు కలిగి వుండడంపై నిషేధం వుండాలని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు. అధ్యక్షుడు బైడెన్ కన్నా భిన్నంగా వుండే అంశాల గురించి చెప్పాలని టివి యాంకర్ కోరిన నేపథ్యంలో "నేను జో బైడెన్‌ను కాను", కొత్త తరం నాయకత్వాన్ని అందించాలను కుంటున్నానని హారిస్ చెప్పారు. 21వ శతాబ్దం సామర్థ్యాన్ని సంపాదించేందుకు, అలాగే సవాళ్ళను ఎదుర్కొనడానికి రాబోయే పది, ఇరవై ఏళ్ళలో మనం చేయాల్సిన పనులేమిటి అనే అంశంపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించనున్నట్లు హారిస్ చెప్పారు. పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన నేపథ్యంలో ఈ ఇంటర్వ్యూ నిర్వహించారు. హారిస్ మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వడానికి వెనుకాడుతుందని ట్రంప్, ఇతర రిపబ్లికన్ నేతలు విమర్శించిన నేపథ్యంలో ఈ ఇంటర్వ్యూ జరిగింది. అమెరికన్లుగా అందరినీ కలిపిఒక తాటిపైకి తెచ్చే నేత కావాలని మెజారిటీ అమెరికన్లు భావిస్తున్నారని ఆమె చెప్పారు. మాజీ ఉపాధ్యక్షుడు డిక్ చెనీ, ఆయన కుమార్తె, మాజీ రిపబ్లికన్ లిజ్ చెనీ సహా పలువురు రిపబ్లికన్ అధికారులు తనకు మద్దతునివ్వడంపై స్పందిస్తూ ట్రంప్ వైఖరితో ప్రజలు విసిగిపోయారన్నారు. దేశానికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని, దానివల్ల మనందరం మరింత బలోపేతమవుతామని అన్నారు.

జమ్ముూకాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మృతి

శ్రీనగర్: జమ్ముూకాశ్మీర్‌లోని కిష్టవార్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో వైపు కథువాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను రైజింగ్ స్టార్ కార్ప్స్ హతమార్చారు. "కిష్టవార్‌లో ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం వచ్చింది. దాని ఆధారంగా చాట్రూ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాము. 15.30 నిమిషాల సమయంలో ఉగ్రవాదుల ఆచూకీ చిక్కింది. ఆ సమయంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు మరణించారు."అని ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం అక్కడ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీ వెల్లడించింది.

కిష్టవార్ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న ఉగ్రవాదులే జూలైలో దోడాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నారు. అక్కడ జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు సైనికులు మృతిచెందిన విషయం తెలిసిందే.

సీఏపీఎఫ్ మార్గదర్శకాలు సమీక్షించాలి

= కేంద్రాన్ని ఆదేశించిన ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ: కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సిఎపిఎఫ్) మార్గదర్శ కాలను సమీక్షించాల్సిం దిగా కేంద్రాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. గర్భం ధరించి, బిడ్డను కన్న తర్వాత తిరిగి బరువు తగ్గడానికి, మెడికల్ ఫిట్‌నెస్ పొందడానికి ఒక మహిళకు కేవలం ఆరు వారాల సమయం సరిపోదని హైకోర్టు పేర్కొంది. సిఎపిఎఫ్‌లో చేరాలనుకునే మహిళలకు కేవలం ఆరు వారాల గడువే ఇవ్వడం సరికాదని తెలిపింది. డెలివరీ అయి నాలుగు మాసాలే గడిచిన మహిళా అభ్యర్థికి జరిపిన వైద్య పరీక్షల్లో ఆమె బిఎంఐ 25 వుండాల్సిందిగా 25.3 వున్నందున ఆమెకు సిఎపిఎఫ్‌లో అవకాశం ఇవ్వడానికి తిరస్కరించారు.

ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు వెలువడ్డాయి. పూర్తి స్థాయిలో మెడికల్ ఫిట్‌నెస్ పొందడానికి ఇచ్చిన ఆరువారాల గడువు చాలా తక్కువని జస్టిస్ రేఖా పల్లి, జస్టిస్ శైలేందర్ కౌర్‌లతో కూడిన బెంచ్ పేర్కొంది. 9నెలల గర్భధారణ సమయంలో పెరిగిన బరువును కేవలం ఆరువారాల్లో తగ్గించుకుని పూర్వపు శరీర ధారుఢ్యాన్ని పొందడం సాధ్యం కాదని పేర్కొంది. ప్రసూతీ ప్రయోజనాల చట్టం, 1961 కింద కూడా ఇంతకంటే ఎక్కువ సమయాన్నే ఇస్తారని పేర్కొంది.

మహిళా కానిస్టేబుల్‌గా సీమా సహస్ర బల్ (ఎస్ఎస్‌బి)లో చేరాలనుకునే ఆ మహిళ గతేడాది జూన్‌లో రాత పరీక్ష రాసి అర్హతను సంపాదించుకుంది. నవంబరులో తుది ఫలితాలు ప్రకటించేసరికి ఆమెకు గర్భం ధరించడంతో ఆమె వైద్య పరీక్షలను డెలివరీ అయేవరకు వాయిదా వేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24న డెలివరీ అయిన తర్వాత జులై 11న ఆమె మెడికల్ పరీక్షకు వెళ్ళింది అక్కడ ఆమె బరువు ఎక్కువుందనే కారణంతో అన్‌ఫిట్‌గా ప్రకటించారు. దానిపై ఆమె కోర్టుకు వెళ్ళారు. దానిపై విచారించిన కోర్టు ఆమెకు మరో అవకాశం ఇచ్చి పరీక్షలు చేయాలని ఆమె ఫిట్‌గా వుంటే ఉద్యోగమివ్వాలని ఆదేశించింది. ఈ క్రమంలో సంబంధిత వైద్య నిపుణులతో సంప్రదించి ఈ నిబంధనను పరిశీలించాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించింది.

హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముగ్గురు ఎన్నికల పరిశీలకులు


= సీనియర్ నేతల్ని నియమించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హర్యానా ఎన్నికలకు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఆ పార్టీ సీనియర్ నేతలు అజయ్ మాకేన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలను ఎఐసిసి సీనియర్ పరిశీలకులుగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నియమించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శనివారం అధికారిక ప్రకటనలో పేర్కొంది. హర్యానాలో అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 90 స్థానాల్లో 89 కాంగ్రెస్, ఒక్క స్థానానికి సీపీఐ(ఎం) పోటీ చేస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆప్ పార్టీతో చర్చలు జరిగింది. సీట్లు సర్దుబాటు చేసుకుని ఉమ్మడిగా పోటీ చేయాలనుకున్నా.. ఈ రెండు పార్టీల మధ్య చర్చలు విఫలమై.. సీట్ల ఒప్పందం కుదరలేదు. దీంతో కాంగ్రెస్.. మిత్రపక్ష పార్టీ సీపీఐ(ఎం)లే కలిసి పోటీ చేస్తున్నాయి.

కాగా, హర్యానాలో గత పదేండ్లుగా బీజేపీ అధికారంలో ఉంది. అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఎదురుగాలి వీచే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 10 పార్లమెంటు స్థానాలకుగాను కాంగ్రెస్ ఐదు, బీజేపీ ఐదు విజయం సాధించాయి. దీంతో కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో కొంతమేర బలం పుంజుకుని బీజేపీ ఢీకొట్టేందుకు సిద్ధమైంది.

సంక్షోభ పరిష్కారానికి ఇదే చివరి యత్నం !

= ముఖ్యమంత్రిగా రాలేదు, మీ సోదరిగా వచ్చా
= జూనియర్ డాక్టర్ల నిరసన శిబిరానికి మమతా బెనర్జీ



కోల్‌కతా:"మీ సోదరిగా భావించి మిమ్మల్ని కలుసుకుందామని ఇక్కడకొచ్చా, సీఎంగా కాదు..సంక్షోభాన్ని పరిష్కరించ డానికి ఇది నా చివరి ప్రయత్నం " అని సీఎం మమతా బెనర్జీ ఆందోళన చేస్తున్న డాక్టర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనుకోవడం లేదని, వారంతా తన సోదరులు, సోదరీ మణుల వంటివారని ఆయన వ్యాఖ్యానించారు. "మీ ఉద్యమానికి మద్దతి స్తున్నా. మాకు అందచేసిన డిమాండ్లను పరిశీలిస్తా. దోషిగా ఎవరైనా తేలితే వారిపై తగు రీతిలో చర్యలు తీసుకుంటాం. న్యాయం జరగాలనే నేను కోరు కుంటు న్నా. సాధ్యమైనంత త్వరలో న్యాయం జరిగేలా చూడాలని సిబిఐకి విజ్ఞప్తి చేస్తున్నా" అని ఆమె పేర్కొన్నారు. ఆర్‌జి కర్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యు రాలిపై లైంగికదాడి, హత్య నేపథ్యంలో నెల రోజులుగా ఆందోళన జరుపు తున్న వైద్యులను కలుసుకోవడానికి ఆమె సాల్ట్ లేక్ వద్ద గల నిరసన శిబిరానికి వచ్చారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లు వినాలని కోరుతూ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ లేఖ రాసింది. దానిపై ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ చర్చలకు రావాల్సిందిగా డాక్టర్లను ఆహ్వానించారు.

ఆక్రమించుకోవడం కోసమే ప్రజల తరలింపు

= పాలస్తీనా విదేశాంగ శాఖ విమర్శ

గాజా: సెటిల్‌మెంట్లను ఏర్పాటు చేసుకునే లక్ష్యంతో గాజాను మొత్తంగా ఆక్రమించుకుని తన స్వాధీనంలోకి తెచ్చుకునే లక్ష్యంతోనే ఇజ్రాయిల్ ఇలా ఊచకోతలకు పాల్పడుతోందని పాలస్తీనా విదేశాంగ శాఖ విమర్శించింది. అందులో భాగంగానే ఉత్తర గాజా నుండి పాలస్తీనియన్లను ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసిందని పేర్కొంది. గాజాను మూడు భాగాలుగా విడగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఉద్రికత్తలు రెచ్చగొట్టడమే లక్ష్యంగా తన వనరులన్నింటినీ సమీకరించు కుంటోందని పేర్కొంది. పాలస్తీనా నేషనల్ అథారిటీని పడదోసి, ఆక్రమణలకు పాల్పడ్డమే వారి లక్ష్యంగా వుందని విమర్శించింది. పాలస్తీనా దేశం ఏర్పడకుండా నివారించాలనే ఒకే ఒక్క నినాదంతో వారు పనిచేస్తున్నారని విమర్శించింది. ఇలా జాతుల మధ్య ఘర్షణలు రెచ్చగొట్టడం, బలవంతంగా ప్రజలను ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేయడం వంటి చర్యలకు అడ్డుకట్ట వేయడంలో అంతర్జాతీయ సమాజం విఫలమైందని విమర్శించింది. గాజా, వెస్ట్ బ్యాంక్‌ల్లో తన వలసవాద విధానాలను అమలు చేసేందుకు ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోందని పాలస్తీనా విదేశాంగ శాఖ విమర్శించింది. ఇదిలావుండగా, గాజాలో ఒక ఇంటిపై జరిగిన దాడిలో నలుగురు చిన్నారులతో సహా 11 మంది మరణించారు. ఇప్పటివరకు గాజాలో 41,182మంది మరణించగా, 95,280మంది గాయపడ్డారు. 12 రోజుల పాటు సాగిన మొదటి దశ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం ముగిసింది. దాదాపు 5,60,000మంది చిన్నారులు మొదటి డోస్‌ను తీసుకున్నారు.

15-17 వరకు ఆ మూడు రాష్ట్రాల్లో మోడీ పర్యటన

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ 15-17 వరకు జార్ఖండ్, గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ రాష్ట్రాల్లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. సెప్టెంబర్ 15వ తేదీ ప్రధాని మోడీ జార్ఖండ్‌లో టాటానగర్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లో టాటానగర్ - పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించనున్నారు. అలాగే ఆ రాష్ట్రంలో 660 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేయనున్నారు. 20వేల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ లబ్ధిదారులకు మంజూరు లేఖలను మోడీ పంపిణీ చేయనున్నారు. సెప్టెంబర్ 16న గుజరాత్‌లో పర్యటించ నున్నారు. ప్రధానమంత్రి సూర్య గర్ మఫ్ట్ బిజిలి యోజన లబ్ధిదారులతో మోడీ చర్చించనున్నారు. ఆ తర్వాత గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్ పో (రీ ఇన్వెస్ట్)ను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఆ రాష్ట్రంలో 8 వేల కోట్లతో పలు అభివృద్ధి కర ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సెప్టెంబర్ 17 ఒడిశాలో పర్యటించనున్నారు. భువనేశ్వర్‌లో 3,800 కోట్ల ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు.

మధ్యాహ్న భోజనంలో ఊసరవెల్లి

= 65మంది పిల్లలకు అస్వస్థత

జార్ఖండ్: ఝార్ఖండ్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఊసరవెల్లి కళేబరం రావడం కలకలం రేపింది. టోంగ్రా ప్రాంతం లో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పటికే ఆహారం తిన్న 65మంది పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులు వాంతులు చేసుకున్నారని, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ పోటీ : అఖిలేశ్ యాదవ్

లక్నో : జరగబోయే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ పోటీ చేయనుంది అని ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. జాతీయ పార్టీగా అవతరించే ప్రయత్నంలో భాగంగానే ఆ రాష్ట్రంలో ఎస్‌పి పోటీ చేయనుందని అఖిలేష్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకాశ్మీర్‌లో తొలిసారి జరుగుతున్న ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ పోటీ చేస్తోంది. చిన్న చిన్న రాష్ట్రాల్లో పోటీ చేయడం వల్ల ఆ పార్టీ జాతీయ పార్టీగా మారడానికి దోహదం చేస్తాయి' అని ఆయన అన్నారు.

మణిపుర్‌లో ఇంటర్నెట్‌పై నిషేధం ఎత్తివేత

మణిపుర్: మణిపుర్‌లోని 5 జిల్లాల్లో ఇంటర్నెట్‌పై నిషేధాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ఇంటర్నెట్ కనెక్షన్ ఐపితోనే సేవలు పొందవచ్చని, రూటర్స్ వైఫై/హాట్‌స్పాట్ ద్వారా అనుమతి ఉండదని చెప్పింది. మొబైల్ ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతుందని తెలిపింది. మిలిటెంట్ల దాడులను నిరసిస్తూ ఈనెల 10న విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఘర్షణ వాతావరణం ఏర్పడి 80 మంది గాయపడ్డారు. దీంతో ప్రభుత్వం ఇంటర్నెట్‌పై నిషేధం విధించింది.

రేస్ ఈకో, గణేషా ఈకోస్పేర్ జట్టు

హైదరాబాద్ : ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లోని రేస్ ఈకో చెయిన్ లిమిటెడ్, గణేషా ఈకోస్పేర్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సంయుక్త భాగస్వామ్యంలో పిఇటి రీసైకిల్ కోసం గణేషా రీసైక్లింగ్ చెయిన్ ప్రయివేటు లిమిటెడ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపాయి. దీంతో దేశ వ్యాప్తంగా ప్లాస్టిక్ బాటిళ్లను తిరిగి రీసైక్లింగ్ ద్వారా ఉపయోగంలోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొత్త సంస్థలో రేస్ ఈకోకు 51 శాతం, గణేషా ఈకోస్పేర్‌కు 49 శాతం చొప్పున వాటాలు ఉన్నాయి.